


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 12 ఏప్రిల్ 2025 పేజీలు 15


## జ్యోతిభా పూలే ఆశయాల అమలుకు
# కృషి చేద్దాం
### మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమ సమాజ ఉద్ధారకుడు, అణగారిన జాతుల హక్కుల కోసం, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరా డిన మహనీయులు జ్యోతిభా పూలే ఆశ యాల అమలుకు కృషి చేద్దామని మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మహా త్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి పురస్కరించుకుని శు క్రవారం సైనిక్ పురి చౌరస్తాలోని పూలే విగ్రహానికి ఆయన పూల మాల వేసి ఘనం గా నివాళు లర్పించారు. జై పూలే అంటూ బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ సందర్భ ంగా ఈటల రాజేందర్ మాట్లాడు తూ..మ హాత్మా అనే బిరుదు పొందిన మొద టి వ్యక్తి జ్యోతిబా పూలే అన్నారు. ఈ దేశం లో అంటరా నితనం చెల్లదని చాటి చెప్పారు. ఎంతటి అణచివేత ఉన్నా ఆనాటి దుర్మార్గా నికి వ్యతిరేకంగా బరి గీసి కొట్లాడిన మహనీ యుడు అన్నారు. దేశంలో మొట్ట మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసింది కూడా ఆయనే అని తెలిపారు. మిగతా 2లో

## అభివృద్ధి పనులపై సమీక్ష
### ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనులపై శుక్రవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. వర్షాకాలం వచ్చేలోవు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృాఎద్ధే ధ్యేయంగా పని చేయాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈఈలు ప్రసాద్, ఇంద్ర బాయి డీఈలు ఆనంద్ , దుర్గాప్రసాద్,విశాలాక్షి, ఏఈలు ప్రశాంత్, ప్రతాప్, సంతోష్ ,సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల ఆశాజ్యోతి
## మహాత్మా జ్యోతిరావు పూలే
### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, మేజర్‌నూయస్ : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డ్ బోయిన పల్లి డివిజన్ లో అంజయ్య నగర్ చెరువు కట్ట దగ్గర జ్యోతిరావు పూలే జయంతి సందర్భముగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవన్ కృష్ణారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే సమాజంలో అనగారిన వర్గాలు అభ్యున్నతికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహా నాయకుడు అని కొనియాడారు.ఎన్నో పాఠశాలలు వసతి గృహాల ద్వారా అనేకమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఖాళీగానున్న ప్రభుత్వ స్థలాల వివరాలను
## డిజిటలైజేషన్ చేసేందుకు సిద్ధంగా ఉండాలి
### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో ఖాళీగా నున్న ప్రభుత్వ స్థలాల వివరాలను సెంటర్ ఫర్ గుడ్ గవర్నన్స్ నిర్ణీత యాప్‌లో అప్లోడ్ చేసేందుకు సంసిద్ధంగా ఉండాలని హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసి ల్దార్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసి ల్దార్లు,డిప్యూటీ తహసిల్దార్లు,ఁ సర్వేయర్లతో కల్సి నిర్వహించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని ల్యాండ్ బ్యాంక్,,ప్రభుత్వ భూముల కేటాయింపులు తదితర 20 అంశాలపై మండలాలవారిగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ల్యాండ్ రికార్డ్ నిర్వహణలో రెవెన్యూ అధికారుల మిగతా 2లో

# జ్యోతిభా ఫూలే ఆశయాల అమలుకు కృషి చేద్దాం



**మొదటి పేజీ తరువాయి :**సావిత్రా భా పూలే స్వయంగా ఆడపిల్లలకు పాఠాలు చెప్పారు. పూలే జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా అణగారిన వర్గాలు, సమ సమాజం కోసం పరితపించే వారు, సమాజ శ్రేయస్సు కోరుకు నేవారు పార్టీలకు, జెండాలకు, రాజకీయాల కు అతీతంగా జరుపు కోవడం సంతోషకర మన్నారు. నా గురువు పూలే అని భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ప్రకటించారు అంటే పూలే గొప్ప తనం అర్థం చేసుకోవచ్చునన్నారు. అంబేద్క ర్ కంటే ముందే అనేక అంశాల మీద కొట్లా డిన మహనీయుడు ఆయన. పేద, పీడిత ప్రజలకు అండగా ఉన్న ఇలాంటి గొప్ప వ్యక్తి ని గుండెల్లో పెట్టుకొని పూజించు కుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగానున్న ప్రభుత్వ స్థలాల వివరాలను డిజిటలైజేషన్ చేసేందుకు సిద్ధంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి :**పాత్ర చాలా ముఖ్యమైనదని, అధికారులు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ స్థలాల వివరాలను సెంటర్ ఫర గుడ్ గవర్నన్స్ యాప్‌లో అప్లోడ్ చేసేందుకు సిద్ధంగా ఉండాలని,ప్రభుత్వం వేరే శాఖలకు ఇచ్చిన భూములు వినియోగంలో లేనివి ఏన్ని,ఖాళీగా ఉన్నవి ఏన్ని అని గుర్తించి ఆక్రమణలకు గురికాకుండా ఉండేందుకు వివరాలను డిజిటలైజేషన్,అప్డేషన్ చేయాలన్నారు. ఈనెల 22న పైలెట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి మండలంలో చేపట్టాలని, ఈ ప్రక్రియ జిల్లాలోని మిగతా మండలాల్లో చేపట్టేందుకు తహసిల్దార్లు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీరాం, డి.ఎం. రజిత,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు,డిప్యూటీ తహసిల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## నాలా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావు నగర్‌లో శుక్రవారం కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ నాలా అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో అదనంగా రూ. 1కోటి 30 లక్షల వ్యయంతో నాలా విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతమైన రామారావు నగర్‌లో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఎళ్ల తరబడి నాలా సమస్యను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో నాలా సమస్య నుండి విముక్తి కలిగేలా కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే పనుల పురోగతిని అధికారులతో అడిగి తెలుసుకోవడం జరిగిందని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు నాగుల సత్యం, వెంకటయ్య యాదవ్, ఆవుల సంజీవ, మూక్తార్, సాంబ శివ, సత్యనారాయణ, కరుణాకర్, యోగిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు ఫూలే 199వ జయంతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ గాంధీ నగర్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు ఫూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కోర్పోరేటర్ సుజాతలు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం బహుజనుల స్ఫూర్తిదాయకమని అన్నారు. స్త్రీల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు, వితంతు పునర్వివాహాలు, సమాజంలోని కుల జాడ్యాన్ని రూపుమాపేందుకు 'సత్యశోధన సమాజ్' స్థాపన చేశారన్నారు. బ్రాహ్మణ వాదం నశించాలి బహుజన వాదం వర్ధిల్లాలి అనే వంటివి పూలే కృాషికి ప్రతీకలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చెన్న కేశవ, సూరి, అరవింద్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతీరావ్ ఫూలేకు ఘన నివాళులు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. మహాత్మా జ్యోతీరావ్ పూలే జయంతి సందర్భంగా బోరబండ డివిజన్ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు బోరబండ కూడలిలో జ్యోతీరావ్ పూలే చిత్ర పటానికి పుష్పాలతో నివాళులు అర్పించిన అనంతరం బాబా మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన లాంటి ప్రజా శేయస్సుకు పోరాటం చేయడంతో పాటు మహిళోద్ధరణకు ఎంతో కృషి చేసిన మహాను భావుడు పూలే గారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు బండారి అశోక్, నేతలు లక్ష్మణ్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్, పలు బస్తీల అధ్యక్ష్యులు ఆనంద్, దేవేందర్, రజి, యాదయ్య, వలి, రవీందర్, ఇబ్రహీం, రవినాయుడు, సుభాని, సుధాకర్ రెడ్డి, ధర్మా రెడ్డి, మహేందర్ గౌడ్, యూసుఫ్, టిల్లు, మల్లేష్ , రాము గౌడ్, ఫిరోజ్, మున్న, కృష్ణ , వైజయంతి, లక్ష్మీ నాయక్, తిరుపతమ్మ, రాజేశ్వరి, మున్నీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ అసెంబ్లీ బౌద్ధనగర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ్ భారత్ నిర్వహించిన అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్, హన్మంతు ముదిరాజ్, నాగరాణి, మమత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో అందరూ భాగస్వాములు కావాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సమాజా నికి మేలు చేయాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్ర మాన్ని ప్రతి ఊరు ప్రతి వాడ ప్రతి బస్తీ నందు స్వచ్ఛభారత్ అందరూ పాల్గొని అందరి ఆరోగ్యాన్ని కాపాడుకున్నామని మేకల కీర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ హనుమంతు ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.

## ముషీరాబాద్‌లో ఫూలే జయంతి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ముషీరాబాద్(ఆడిట్ డివిజన్ ఫ్లైవోవర్, అరుంధతి నగర్)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజైసింహా, రాకేశ్‌కుమార్(గాంధీనగర్),శ్రీనివాస్‌రెడ్డి(అడిక్‌మెట్),సురేందర్, శ్రీకాంత్, శ్యాంసుందర్ చిట్టి, ముఠానరే శ్, నేత శ్రీను, మాధవ్, అబ్బుబాయ్,ముచ్చకుర్తి ప్రభాకర్, రాజమోహన్, నవీన్, వెంకటేశ్, పున్నాసత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, పాశం రవి, ఎర్రం శ్రీనివాసగుప్త, కుమారస్వామి, రాజ్‌కుమార్,కిరణ్‌కుమార్, చందు, విఠల్, సుధాకర్, నరసయ్య తదితర బీఆర్ఎస్ నేతలు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## వైభవంగా భవానీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్‌రోడ్డు నెంబరు 12లోని కమాన



మిధులానగర్ రోడ్డులో హనుమాన దేవాలయంలో శుక్రవారం శ్రీభవానీ(పార్వతి) అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. పుష్పాదివాసం, జలాది వాసం,క్షిరాబ్దివాసం, దాన్యాది వాసం తదితర కైంకర్యాలను నిర్వహించిన వేద పండితులు అనంతరం నవగ్రహ, వాస్తు, ఆదిత్య, గణపతి, ఈశ్వర హోమాలు నిర్వహించారు. కలశస్థాపన, యంత్ర ప్రతిష్ట,కుంభాభిషేకం చేశారు. అమ్మవారి మొదటి చూపును కామధేనువుతో ప్రారంభించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, కుంకుమార్చన చేశారు. విజయవాడ శృాఎంగేరి పీఠం ధర్మాదికారి డీవీఎస్ చలపతిరావు నేతృాత్వంలో జరిగిన ఆలయ అధ్యక్షుడు పి. వేణుగోపాల్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మౌలాలిలో ముస్లింల నిరసన






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఉభయ సభలలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం మౌలాలిలో స్థానిక ముస్లింలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ప్రార్ధనల అనంతరం మౌలాలి చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ముస్లింలు వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ గట్టిగా నినాదాలు చేశారు. తమ హక్కులను హరించ వద్దని నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కుల ను పూర్తిగా హరించే విధంగా ఈ బిల్లు ఉంద న్నారు. ఈ బిల్లు సుప్రీం కోర్టులో ఆమోదం పొందడం అప్రజాస్వామికమని తెలిపారు. ముస్లింలకు ఎటువంటి ప్రయోజనం లేని ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. దేశ ప్రజాస్వామిక

వాదులదరూ ఈ బిల్లును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ముస్లింలను ఇంకా ఆర్థికం గా బలహీన పరచడానికి తీసుకొచ్చిన బిల్లు అని వారు ఆరోపించారు. ముస్లింల మనోభా వాలను గుర్తించి ఇకనైనా కేంద్ర ప్రభుత్వంఈ వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతీయ సామాజిక వ్యవస్థ, సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్య తదితర అంశాలలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , వేముల మహేష్ , కలిగినీడి ప్రసాద్, గుణశేఖర్, పాదం సూర్య, కళ్యాణ్, రణదీప్ వీర మహిళ అనిత గాలి తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రతిమకు అభినందనలు తెలిపిన 1104 నాయకులు

దమ్మాయిగుడ (జవహర్ నగర్), మేజర్న్యూస్ః నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హబ్సిగుడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) ప్రతిమను హబ్సిగుడ సర్కిల్ 1104 నాయకులు ఆమె కార్యలయంలో కలిశారు. ప్రాంతీయ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ నాయక్ , కార్యదర్శి మంద నిరంజన్రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం ఆమెకు పూల మొక్కలు అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రాంతీయ అదనపు కార్యదర్శి సతీష్రెడ్డి, కేశవరావు, హబ్సిగుడ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, బాలచందర్, సైనిక్పూరి డివిజన్ కార్యదర్శి కిషోర్ రాజు, కీసర డివిజన్ అధ్యక్షకార్యదర్శులు సాగర్, నర్సింహ, సర్కిల్ యునిట్ కార్యదర్శి శ్రీకాంత్, అదనపు కార్యదర్శి అనూష తదితరులు ఉన్నారు.



# సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలేః సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్

## జవహర్నగర్లో ఘణంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సీపీఐ మేడ్చల్ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ అన్నారు. జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. బాలాజీనగర్లోని మహనీయుల సర్కిల్ వద్ద పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఏఐటిసి కాప్ర మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ...అంటరాని తనాన్ని అడ్డుకోవడమే కాకుండా , మహిళా విద్య ఆవ శ్యకతను చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. అక్షర జ్ఞానం అన్నిటి కన్నా ఎంతో విలువైనదని తెలిపారు. మహిళల ఉన్నత చదువులకు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు దర్శనం యాదగిరి, స్వరూపనాయక్, అంబాల ఎల్లయ్య, కొండ సత్యం సాగర్, అశోక్చారి, మల్లిక తదితరులు పాల్గోన్నారు.

# జ్యోతిరావు పూలే సామాజిక సంస్కర్త

బోరబండ, మేజర్న్యూస్ : మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం బోరబండ డివిజన్ ఎస్ఆర్టి నగర్లో అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ బోరబండ అధ్యక్షుడు పవనం శివ శంకర ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తులసిరామ్, రమేష్, నారాయణరెడ్డి, శంకర లక్ష్మీబాయ్, తులసమ్మ, సునీత పాల్గొన్నారు.



# శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాలకు మరో బంగారు పతకం





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాలకి మరో బంగారు పతకం చేరింది. .స్కూల్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు నిర్వహించిన ఫస్ట్ తెలంగాణ ఇంటర్ స్కూల్ టీ20 క్రికెట్ ఛాంపియన్ షిప్ 2025 అండర్ 14 పోటీల్లో శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న మక్కల కార్తీక్ అనే విద్యార్థి పాల్గొని గోల్డ్ మెడల్ ని సాధించాడు. కార్తీక్ సాధించిన విజయానికి పాఠశాల వ్యవస్థాపకులు మరియు చైర్ పర్సన్ శిరీష శంకర్ గారు అభినందనలు తెలియజేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ లక్ష్యం వైపు అడుగులు వేసేలా కృషి చేస్తున్నారు.

# కావడి సేవలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పవన్ కుమార్ దంపతులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్కందగిరి సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయంలో శుక్రవారం జరిగిన కావడి సేవలో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు శ్రీగుర్రం పవన్ కుమార్ గౌడ్ దంపతులు.

## బీజేఎంపీ శివసాయినగర్, వెంకటేశ్వర నగర్ కాలనీలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

గండిపేట్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 11): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు శివసాయి నగర్, వెంకటేశ్వర్ నగర్ కాలనీలలో మంచినీటి సరఫరా సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కే.అశోక్రెడ్డిని మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మాజీ కార్పొరేటర్ ఆయా కాలనీలవాసులతో కలిసి జలమండలి ఎండీని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా మంచినీటి సరఫరాలో సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. ఏళ్ల తరబడి ఇదే సమస్య ఉందన్నారు. అంతేకాకుండా ట్యాంక్లను ప్రారంభించినా నేటికీ మంచినీరు రావడం లేదన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE Xth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD,
In
O.S.No. 1515 OF 2025
BETWEEN:
1. Ms.Garlapalli Jyothi Rani,W/o Late Garlapalli Raja Shekar, Age:48yrs, Occ:Pvt Employee 2. Ms. Garlapalli Hridaya D/o Late Garlapalli Raja Shekar,Age:20 yrs,Occ:Student 3. Ms. Garlapalli Laasya D/o Late Garlapalli Raja Shekar, Age: 14 yrs, Occ:Student rep by P1. ( Being Minor rep by mother P1 ), Permanent address R/o # 1-6-212/65/107/155, Gangaputhra Colony, Zamisthanpur, Beside Blue Birds High School, Hyderabad, Musheerabad, 500020. TG ... PLAINTIFFS
AND
1. The Thashildar (M.R.0), Musheerabad Mandal, House No:2-91/87, Street No. 7, Musheerabad, [Near DBR Mills), Zamistanpur, 500080, TG.
2. All Concerned ..DEFENDENTS
To, ALL CONCERNED,D2
Please take the notice that the above mentioned Plaintiffs have filed OS No. 1515 of 2025 before the Hon'ble X Junior Civil Judge , City Civil Court at Hyderabad "SUIT FOR DELCARATION PLAINT FILED UNDER SECTION 26 ORDER VII RULES 1 & 2 CPC Declaring the plaintiffs 1 to 3 as legal Heirs of the Deceased Late Garlapalli Raja Shekar. The above matter stands posted to 05-05-2025, if any person / persons have any claim, interest etc,. of whatsoever nature in and over the above said matter, he/they may appear before the above mentioned Court at 10.30 AM on 24-03-2025 failing which the matter will be heard and decided in your absence holding you responsible for all costs and consequences thereof." Surya English Daily News Paper"
( BY ORDER OF THE HON'BLE COURT)
ANIL KUMAR YADAV.B, ADVOCATE.,
Off: 11-2-907/908, Habeeb Nagar, Near Bazar Ghat X Road, Nampally, Hyderabad- 500001,T.G.
# +91-9441887028 ., #91+8790100159

# చోరీకి గురైన 3.18కోట్ల విలువైన 1060 మొబైల్ ఫోన్ల రికవరీ

## బాధితులకు అందజేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు









గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ భారీ స్థాయిలో చోరీ అయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది. 45 రోజుల వ్యవధిలో సుమారు 3.18కోట్ల విలువైన మొత్తం 1,060 మొబైల్ ఫోన్లు గుర్తించి సేకరించింది. ఈ ఫోన్లను యాజమానులకు డీసీపీ క్రైమ్స్ ఎల్.సి. నాయక్ తిరిగి అందజేశారు. చోరీకి గురైన మొబైల్స్ రికవరీ చేయడంలో సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎంతో శ్రమిస్తున్నారు. కేవలం 45 రోజుల్లో కోట్ల విలువైన స్మార్ట్ ఫోన్లను రికవరీ చేశారు. దాదావు 50 మంది సైబర్ క్రైం పోలీసులు శ్రమించి చోరీకి గురైన సెల్ ఫోన్లు , పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేశారు.సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా సెల్ ఫోన్లు చోరీ, మిస్సింగ్ అయిన సెల్ ఫోన్లను కనిపెట్టి రికవరీ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ ఎల్.సి. నాయక్ వాటిని ప్రదర్శించారు. అనంతరం పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసిన సెల్ ఫోన్ యజమానులకు అప్పగించారు.అనంతరం డీసీపీ ఎల్ సి నాయక్ మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ క్రైం లు పెరిగిపోతున్నాయి. రద్దీ ప్రాంతాల్లో సెల్‌ఫోన్ చోరీలు జరుగుతున్నాయి. సెల్ ఫోన్లను దొంగి లించి తక్కువ రేట్లకు అమ్ముతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆన్ లైన్ పేమెంట్లు చేసే సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీసుల డ్రెస్ వేసుకొని మోసాలకు పాల్పడుతున్న నకిలీల పట్ల ప్రజలు అప్రమ్తతంగా ఉండాలని కోరారు. దొంగ సొమ్ములను ఎవరు కొనవద్దని అవి కొన్నా, మీ దగ్గర ఉన్నా నేరమే అని అన్నారు. యూపీఐ పేమెంట్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని, చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఉన్నాయా, లేదా ఎవరైనా గమణిస్తున్నారా అన్నది పరిశీలించాలని అన్నారు. అలాగే యాప్లో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు జరిగితే 1930 డయల్ చేయాలని డీసీపీ సూచించారు. మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో అత్యుత్తమంగా పనిచేసిన సీసీఎస్ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, మాదాపూర్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ సంజీవ్, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, శంషాబాద్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ పవన్, బాలానగర్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజు, మేడ్చల్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ దాలినాయుడు, సోషల్ మీడియా ఎస్ఐ శశిధర్తో పాటు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు, ఐటీ సెల్ బృాఎందం, సీసీఎస్ బృా ఎందం కృాఎషిని డీసీపీ క్రైమ్స్ ఎల్.సి.నాయక్ ప్రశంసించారు.

# ఖరీదయిన పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని వినతి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఖరీదయిన పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని, పార్కు స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆకుల సతీష్, మాజీ కార్పొరేటర్ శ్రీరాములయ్యల ఆధ్వర్యంలో కమిషనర్ సాబీర్ అలీని కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రగతి నగర్ 4 డివిజన్లో డాక్టర్స్ కాలనీలో ఉన్న నందనవనం పబ్లిక్ పార్కో కొన్ని ప్రాథమిక సౌకర్యాల కల్పించి, 300 గజాల ఇంకుడు గుంత కబ్జాకు గురి కాకుండా కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్స్ కాలనీ నందనవనం పార్క్ కి ఇప్పటివరకు బోర్డు లేదని, బోర్డు ఏర్పాటు వల్ల కమ్యూనిటీ ఆస్తిగా గుర్తించడంలో సహాయపడుతుందని కోరారు. అదనంగా పార్కోని మొక్కలు, చెట్లకు పచ్చగా ఆరోగ్యంగా ఉండటానికి క్రమం తప్పకుండా నీరు అవసరమని, ప్రస్తుతం సరైన నీటి వనరులు లేకపోవడంతో నిర్వహణ కష్టతరంగా మారిందన్నారు. మొక్కలకు సక్రమంగా నీరు పోయుటకు, ఉద్యానవనంలో పచ్చదనాన్ని కాపాడటానికి పార్కు ఆవరణలో బోర్ వెల్ ఏర్పాటు చేయడానికి 50,000 కేటాయించిన పనులు ప్రారంభించలేదని తక్షణమే పనులు ప్రారంభించాలని కోరారు. పార్కు చుట్టూ కాంపౌండ్ వాల్ కు మరమ్మతులు చేయాలన్నారు. ముఖ్యంగా పార్కుకు పడమటి వైవున దాదావు



300 చదరవు గజాల వర్షవు నీటి నిల్వ గుంత ఉందని, ఇటీవల కొందరు వర్షవు నీటి నిల్వ గుంతకు ఉన్న ఇనుప కంచెను తొలగించి కబ్జా చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. వర్షవు నీటి నిల్వ గుంతను కాపాడండి కాకుండా వర్షం నీటి గుంతలో బోర్వెల్లు ఏర్పాటు వల్ల పార్క్ అవసరాలకే కాకుండా, మున్సిపల్ అవసరాలకు ఉపయోగించవచ్చునని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈ చర్యల వల్ల కాలనీ సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. వారు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వాతి రావు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్, బేతవూడి శ్రీనివాస్, చందా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ నగర్‌లో మహాత్మా జ్యోతి భా వూలే విగ్రహ ఆవిష్కరణ

### ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి ప్రెసిడెంట్.బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్

### బీసీ జేఏసి చైర్మన్, మహాత్మా జ్యోతి భా వూలే ఉత్సవ కమిటీ చైర్మన్ వల్లల చిన్న శ్రీ శైలం యాదవ్ ఆధ్వర్యంలో



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రజాబందు, బడుగు బలహీ నవ ర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి భ వూలే జయంతి సందర్భంగా జూబ్లిహిల్ నియోజకవర్గం ఫిలిం నగర్ చౌరస్తా లో మహాత్మా జ్యోతి భా వూలే విగ్రహం ప్రతిష్టించారు. వూలే సేవలను స్మరించుకుంటూ, మహాత్మా జ్యోతి భా వూలే, సావిత్రి భాయ్ వూలే విగ్రహా ఆవిష్కరణను అత్యంత వైభవంగా టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ విగ్రహాలను ఆవిష్కరించారు. బీసీ జేఏసి చైర్మన్, మహాత్మా జ్యోతి భా వూలే ఉత్సవ కమిటీ చైర్మన్ వల్లల చిన్న శైలం యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం జూబ్లిహిల్ నియోజకవర్గం ఫిలిం నగర్ చౌరస్తా లో మహాత్మా జ్యోతి భ వూలే జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు., ఈ కార్యక్రమంకు జూబ్లీహిల్స్ కంటెస్ట ఎమ్మెల్యే వల్లల నవీన్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ కంటెస్ట ఎమ్మెల్యే విజయ రెడ్డి,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంఎల్సీ రాములు నాయక్, మాజీ ఎంఎల్ సాయి ప్రసన్న, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్ , ఫిలింనగర్ బీసీ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు.మెంగా శ్యాం, భారత్ బిషప్ .డా..ఎం. రత్నకుమార్,బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ హరిహర వుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ గ్రామంలో మూడుగుళ్ల దేవస్థానం వద్ద అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర అన్న ప్రసాద సేవా సమితి వారు ఏర్పాటు చేసిన పడివూజ మహోత్సవానికి, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక వూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర అన్న ప్రసాద సేవా సమితి అధ్యక్షులు కవాడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు టి. కృా ఎష్ణ, కవాడి చంద్రారెడ్డి, కవాడి జైపాల్ రెడ్డి, అత్తాపురం నరసింహారెడ్డి, సామల సత్తిరెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగరాజు, సప్పిడి కృాఎష్ణారెడ్డి, నవీన్ కుమార్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహయనిధి నుండి 10 మంది లబ్దిదారులకు రూ.3,63,000 విలువ చేసే చెక్కులను లబ్దిరులకు గెస్ట్ హౌస్ దగ్గర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజి బ్రహ్మం కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఇరిగి శంకర్, గండు రమాదేవి, ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో చందానగర్ సర్కిల్‌కు నాల్గవ స్థానం







శేరిలింగంపల్లి జోన్ లోని చందానగర్ సర్కిల్ 4 వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం బంజారాహిల్స్లోని బంజారా భవన్లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ మేరకు చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ పి.మోహన్ రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమీషనర్ కె.ఇలంబర్తి అభినందిస్తూ జ్ఞాపికను అందజేశారు.అనంతరం డీసీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 109.54 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు తెలిపారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, టాక్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మొత్తం బృా ఎందం సమిష్టి కృాఎషి వల్ల ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. చందానగర్ రెవిన్యూ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్రీంం అందుబాటులో ఉందని, కేవలం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తింస్తుందని, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించదని ఉప కమీషనర్ తెలిపారు.శనివారం, ఆదివారం, సోమవారం ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్ల లో ఆస్థి పన్ను చెలించుకోవచ్చుని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ప్రజలను ఉప కమిషనర్ మోహన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ రెవెన్యూ విభాగం ఏఎంసీలు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలతో కాంగ్రెస్ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండాలి

## మైనంపల్లి హన్మంతరావు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సామాజిక సేవా కార్యక్రమాలతో కాంగ్రెస్ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హన్మంతరావు సూచించారు. శుక్రవారం సఫిల్ గూడ చౌరస్తాలో కాంగ్రెస్ నేత పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...పేదల సంక్షే మం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వేసవి కాలంలో పాదచారులకు, వాహనచోధకులకు, ఇతర ప్రయాణికులకు చల్లటి నీరు అందిం చేందుకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు చౌర స్తాలలో విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ, విశేష సేవలందిస్తున్న కాంగ్రెస్ నాయ కులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ నాయకులు మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలని, పేదలకు సేవలందించే నాయకులకు అన్ని విధాలా తన వంతు సహాయ సహకారం అందచేస్తానని మైనంపల్లి హన్మంతరావు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్లు వై.ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్రనాథ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బీ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, బీకే శ్రీనివాస్, పిట్టల సాయికిరణ్, పిట్టల నాగరాజు, గుండా నిరం జన్,ఎస్ ఆర్ ప్రసాద్, బాబు,సత్యనారాయణ, డివిజన్ ప్రెసిడెంట్లు సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్,ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ములుగు శ్రీనివాస్, మంద భాస్కర్,ఆశ, ప్రభ, శారద,లాస్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సామాజిక న్యాయం జరగాలని జ్యోతిరావు ఫూలే పెద్ద ఎత్తున పోరాటం చేశారు

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్ : మహిళలకు సామాజిక న్యాయం జరగాలని జ్యోతిరావు పూలే పెద్ద ఎత్తున పోరాటం చేశారని వివేకనంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం అన్నారు.శేరిలింగంపల్లి లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ పూలే 198 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట నిలిచారని అన్నారు. అదేవిధంగా విద్య యొక్క విశ్వీ కరణను సమర్థించిన మొదటి సంస్కర్త, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని అన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు , సతీష్ రావు , గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, సోమయ్య, రా%శీ%చందర్, రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు, జగదీష్ గౌడ్, యశ్వంత్, అఖిల్, మల్లేష్, సంతోష్, వాసు, హరీష్, ప్రవీణ్, రవి,సాయి, కిరణ్, సానప్ప, రాజు, వినయ్, హరీష్, రవి, రాధిక, రాధా, మాధవి రెడ్డి, అవనిత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన దిశాలి ఫూలే

## శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేమ్ పావని



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రేమ్ పావని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆనాటి ఆధిపత్య రాజకీయాలను ప్రశ్నిస్తూ అందరికీ చదువుకునే హక్కు కావాలని , దీని ద్వారానే సమాజంలో సమూలమైన మార్పులు వస్తాయని భావించిన జ్యోతిరావు పూలే అనేక పాఠశాలలో నెలకొల్పాడు అన్నారు. స్వయంగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి , జ్ఞానానికి దూరంగా ఉన్న మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి వారి జీవితాలలో వెలుగులు నింపటానికి కారణం అయ్యాడని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఛాయాదేవి మాట్లాడుతూ... శివాజీ చరిత్రను వెలికి తీసిన వ్యక్తి పూలే అని గుర్తు చేశారు.ఆధిపత్య బ్రాహ్మణీయ భావజాల కుట్రలకు బలైన క్షేత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకున్న జ్యోతిరావు పూలే స్వయంగా ఆయన సమాధికి దగ్గరికి వెళ్లి ఆయన రైతు బాంధవుడని అనేక కవితల ద్వారా చాటి చెప్పుతూ నివాళులు అర్పించారు. నేటి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం శివాజీ, శంబాజీ ల చరిత్రను వక్రీకరిస్తూ నేటి తరానికి ఒక మత విద్వేష రాజకీయాలకు ప్రతీకగా చూపిస్తున్నారు. దీనిని మనం ఎదుర్కోవాలి వాస్తవ చరిత్రలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి ,స్టాలిన్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు పడాల నళిని ,కౌన్సిల్ సభ్యులు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆరుట్ల రాజ్ కుమార్, జేరిపోతుల కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెట్టు కింది శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చైతన్య, ఏఐవైఎఫ్ జిల్లానాయకులు కళ్యాణ్ , విద్యార్థి నాయకులు అనిల్,అరుణ్,వంశి,కార్మిక నాయకులు రాము.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ యాదవ్‌ని అభిలషించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తొలితరం సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఫిల్మ్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్ ని సన్మానించి, అభినందించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్ట్ ఎంఎల్ఏ పి. విజయారెడ్డి. మోహన్ యాదవ్ సేవలు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజయారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్ ని ప్రత్యేకంగా అభినందించారు.



# ఐఎన్ టిఎస్ ఓ ఫైనల్ ఫలితాల్లో

# బర్కత్ పుర శ్రీచైతన్య విద్యార్థి దక్ష యాదవ్ విజయభేరి





హైదరాబాద్, మేజర్ న్యూస్ :స్థానిక బర్కత్ పుర శ్రీచైతన్య టెక్నో పాఠశాలకు చెందిన 8 వ తరగతి విద్యార్థి దక్ష యాదవ్ ఐఎన్ టి ఎస్ఓ ఫైనల్ ఫలితాల్లో విశేషంగా రాణించి విజయ కేతనం ఎగురవేసి లెనోవా టాబ్ ను బహుమతిగా పొందాడు. ఇంకా పలువురు విద్యార్థులు కూడా తమ ప్రతిభ చూపి విశేష బహుమతులుగా పతకాలను కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీమతి ధనలక్ష్మి తెలియ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారిని అభినందించారు. టాబ్ పొందిన 8వ తరగతి విద్యార్థి దక్ష యాదవ్ ను శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీమతి సీమ శ్రీ నాగేంద్రలు ఎజిఎం నూర్ మహమ్మద్ అలీ కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ డీన్ శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ రుబీనా సి/ఎం ఇన్చార్జి గాయత్రి ప్రైమరీ ఇన్ చార్జి సబితలు అభినందించారు.

# బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలి

## మలక్పేట్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ తెల్ల మహేష్ కుమార్



మలక్పేట్ జోన్,మేజర్ న్యూస్ :బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవన్ని పురుస్కరించుకొని ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని మలక్పేట్ కన్స్టన్సీ, అక్బర్బాగ్ డివిజన్ కార్పొరేటర్ కాంటెస్ట్ కాండిడేట్ (2016) తెల్ల మహేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. కెసిఆర్ గారి నాయకత్వం లో తెలంగాణా ప్రజలు పదేళ్లు స్వర్ణ యుగం చూశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నార పాలన లో ప్రజలు, విద్యార్థులు, మహిళాలు, ఉద్యగులు, రైతులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయన ఆరోపించారు. ఈ సందర్భంగా తెల్ల మహేష్ మాట్లాడుత కెసిఆర్ విజన్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

# నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్

# అధ్యక్షుడీ గా బాధ్యతలు స్వీకరించిన రవి కిషోర్



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన రవి కిషోర్ శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షుడీ గా బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు కూడా తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యాలయం లో పాత అసోసియేషన్ సభ్యుల నుంచి వారు బాధ్యతలను స్వీకరించారు. పాత కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన వారిని అభినందనలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించారు. అధ్యక్షులు గా ఎన్నికైన రవి కిషోర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సభ్యులకు అన్ని వేళల అందుబాటులో వుండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యక్షులు చంద్ర మోహన్, మాజీ అధ్యక్షులు రాజ్ వర్ధన్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ నూతనంగా ఎన్నికైన కార్య వర్గ సభ్యులు ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లకు జ్యోతిరావు పూలే స్మారక అవార్డు 2025 ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బడుగు వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసి నేటి సమాజంలో బీసీ హక్కుల కోసం పోరాడేందుకు మనలో స్ఫూర్తిని నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే అని పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి పురస్కరించుకొని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారత ప్రజల ఆశాజ్యోతి, సాంఘిక దురాచారాలను రూపుమాపిన సంస్కర్త, మహిళల విద్య హక్కులకై అహర్నిశలు శ్రమించి విద్యనందించిన విద్యాప్రదాత, అంటరానితనాన్ని అడుగడుగునా అనిచివేసిన ధైర్యశాలి, మహిళల విద్య ప్రదాత, భారత ప్రభుత్వం చే మహాత్మా అని బిరుదుతో సత్కరించబడిన జ్ఞాన జ్యోతి, భారత ప్రజల ధ్రువదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ... సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటాలు చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త నిజాం కళాశాల ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు బిసి కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లకు టిసిసి తరఫున మహాత్మా జ్యోతిరావు పూలే స్మారక అవార్డు 20 25 ను ఆర్ కృష్ణయ్య శాలువా, పూలమాల, మెమొంటోతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజాం కళాశాల విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లకు శాలువా మొమెంటు పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ప్రతినిధి జి నవీన్ కుమార్ యోగా గురువు రామకృష్ణ శాస్త్రి, తదితరులు వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపారు

# బడుగులకు ఉచిత విద్యా, వైద్యం అందాలి

- అందరికి సమాన హక్కులు, అందరికి అవకాశాలు రావాలి
- దీన జన బాంధవుడు జ్యోతి రావు పూలే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి
- కొలిశెట్టి సంజయ్‌కుమార్, లగ్గోని శ్రీధర్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన హక్కులు వచ్చినపుడే దీనజన బాంధవుడు మహాత్మా జ్యోతి రావు పూలేకు నిజమైన నివాళి అని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. ఆనాడు సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే సాగించిన పోరాటం చాలా గొప్పదని వారు గుర్తు చేశారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లో ఉన్న జ్యోతి బా పూలే విగ్రహానికి కొలిశెట్టి సంజయ్‌కుమార్, లగ్గోని శ్రీధర్‌గౌడ్‌లు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటు పడి, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన ధీనజన బాంధవుడు మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తి తో నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధికి



కృషి చేసిన సంఘ సంస్కర్త, మానవతా వాది పూలే ఆశయ సాదనలో భాగంగా అందరికి విద్య, వైద్యం కోసం నేటి సమాజం ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. కొలిశెట్టి సంజయ్‌కుమార్, లగ్గోని శ్రీధర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందికంటి చంద్రశేఖర్, శ్రీధర్, స్వామి, బాలక్రిష్ణ, మాకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి డా. బి. ఆర్. అంబేద్కర్,

## అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న సామాజిక సాధికారత ఉత్సవాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సామాజిక సాధికారత ఉత్సవంలో భాగంగా డా. బి. ఆర్. అంబేద్కర్: బహుముఖ ప్రజ్ఞాశాలి అనే అంశంపై మహిళా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఆంధ్రప్రదేశ్) చరిత్ర విభాగ ఆచార్యులు ప్రొ. చల్లపల్లి స్వరూపా రాణి మాట్లాడుతూ, జాతీయ ఉద్యమంలోను అణగారిన కులాలను దూరంగా పెట్టారని అన్నారు. స్వాతంత్రం అనంతరం అణగారిన కులాలను దేశ ద్రోహులుగా ముద్రించి, పాలేర్లుగా మార్చుకున్నారని పేర్కొన్నారు. కుల రహిత సమాజానికి వివిధ ప్రాంతాల్లో అనేక మంది సంఘ సంస్కర్తలు కృషి చేసారన్నారు. సామజిక సమానత్వమే అసలైన స్వతంత్రమని అంబేద్కర్ పేర్కొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి విశ్రాంత అదనపు కార్యదర్శి, రచయిత జూపాక సుభద్ర అంబేద్కర్ హిందూ కోడ్ అనే అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ, సతీ సహగమనం నేపథ్యం ప్రస్తావిస్తూ హిందూ స్త్రీలపై జరిగే దురాగతాలను, నాలుగు గోడలకు పరితమైన స్త్రీల అభ్యున్నతికే హిందూ కోడ్ ను రూపొందించారని అన్నారు. కులవ్యవస్థలోని దురాగతులను నిర్మూలించాలని అంబేద్కర్ సూచించారని పేర్కొన్నారు. దళిత స్త్రీ శక్తి (హైదరాబాద్) జాతీయ కన్వీనర్ ఝాన్సీ గడ్డం మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ విలువలు అనే అంశంపై మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు క్షిణించాయని అన్నారు. సమానత్వంపై అంబేద్కర్ ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. బలమైన రాజ్యాంగం ఉన్నప్పటికీ సరిగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుల, మత, లింగపరమైన అసమానతలు తొలగాలని ఆమె సూచించారు. 'సమ్మిళిత నాయకారాధన అనే అంశంపై ప్రజాస్వామిక రచయితల వేదిక కార్యదర్శి డా. కే. ఎన్. మల్లేశ్వరి మాట్లాడుతూ నాయకారాధన సరికాదని అంబేద్కర్ చెప్పారని పేర్కొన్నారు. ప్రశ్నే ఆయుధం అని, తర్క, తాత్విక వివరణలు చెప్పారని గుర్తు చేసారు. సాహితివేత్త, రచయిత్రి, కేంద్ర సాహిత్య యువ పురస్కార అవార్డు గ్రహీత ఎండ్లూరి మానస మాట్లాడుతూ, ప్రస్తుతం లింగపరంగా, కులపరంగా,ఆర్థికంగా వివక్షతను దళిత స్త్రీలు ఎదుర్కుంటున్నారని అన్నారు. కుల మాత రహితంగా స్త్రీలు ఐకమత్యం తో సమాజంలో వివక్షను నిర్మూలించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం రచన చరిత్ర పూర్వాపరాలు అనే అంశంపై రచయిత్రి జాజుల గౌరీ మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో రాజకీయంగా డా. అంబేద్కర్ అనేక సమస్యలను ఎదుర్కొన్నారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అర్హతలను గుర్తించే రాజ్యాంగ రచనకు ఎంపిక చేసారని గుర్తుచేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి; మాట్లాడుతూ డా. అంబేద్కర్, మహాత్మా ఫులే సిద్దంతాలు ఆచరనీయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి వాళ్ళు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళల విభాగ డీన్ ప్రొ.కె.రాణి రజిత మధురి, సికా డైరెక్టర్ ప్రొ. కె. శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగ సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు. సాహిత్య సమ్మేళనం : డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సామాజిక సాధికారత ఉత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం విశ్వవిద్యాలయ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం (జ్ఞాన వనం) లో సాహిత్య సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి, విశిష్ట అతిథిగా ఆచార్య పిల్లలమర్రి రాములు, గౌరవ అతిథిగా ఆచార్య జి. పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్వికే రెడ్డి పాల్గొని ప్రారంభించారు. సభాధ్యక్షురాలుగా తెలుగు శాఖ ఆచార్యులు ఎన్. రజిని వ్యవహరించారు. సాహిత్య సమ్మేళనంలో ప్రత్యేక ఆహ్వానితులుగా యాకూబ్, డా. ఏనుగు నరసింహ రెడ్డి,తగుళ్ళ గోపాల్, ఆచార్య శిఖామణి,డా. కోయి కోటేశ్వర రావు, దర్భశయనం శ్రీనివాసాచార్య, వనపట్ల సుబ్బయ్య, గుడిపల్లి నిరంజన్, శ్రీనిధి, షాజహాన, డా. పసునూరి రవీందర్, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్,డా. తిరునగరి శ్రీనివాస్, అరునాంక్ లతా, నరేష్కుమార్ సూఫీ, రజనీ కులకుర్ని, దొంతం చరణ్, రమేష్ కార్తీక్ నాయక్, డా. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత,నమ్మకంతో మంచి వ్యాపారం

## యూనివర్స్ బేక్స్ అండ్ కేక్స్ షో రూమ్ ప్రారంభోత్సవంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం సాగుతుందని, వినియోగదారులకు శుచి, శుభ్రతతో కూడిన నాణ్యమైన పదార్థాలు అందించడం ద్వారా వ్యాపారులు మన్ననలు పొందాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాదిని ఎంచుకోవడం ద్వారా ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్స్ అండ్ కేక్స్ షో రూమ్‌ను కార్పోరేటర్ లచ్చిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. వనస్థలిపురం,బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల ప్రజలకు శుచి, శుభ్రతతో పాటు సరికొత్త బేకరి రుచులను అందించాలనే సంకల్పంతో యూనివర్స్ బేక్స్ అండ్ కేక్స్ షో రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు యజమానులు సాయినిధ్‌రెడ్డి, గన్నారెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాకారం నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కల్లు విష్ణువర్దన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం: పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మర ణీయమని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నా రు. శుక్రవారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయన సైనిక్ పురి చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరా జు, ఆశ, షేక్ జాన్ బీ, మంద భాస్కర్,పాండు చారి,ప్రతాప్ ,ధదరణ్ కుమార్, అజయ్, రాజు, చరణ్, నర్సింహా, భాను తదితరులు పాల్గొన్నారు.

## మైల్ స్టోన్ కాలనీ వాసుల విద్యుత్ సమస్యను పరిష్కరింప జేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### కార్పోరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మైల్ స్టోన్ కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని, లో వోల్టేజి సమస్య వస్తుందని అందుకోసం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కోరారు. స్పందించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి శుక్రవారం కాలనీ వాసులతో కలిసి సంబందిత విద్యుత్ శాఖ అధికారి ఎడి రామచంద్రయ్య తో మాట్లాడి కాలనీకి సరిపడా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సమస్య పరిష్కరింపజేసిన కార్పోరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, వెంకటేవ్వర్లు, సునీల్‌బాబు, పంచజాను, ఓం ప్రకాష్, అనసపూర్ణ, వైష్ణవి, స్వప్న, సరిత, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాకారం నర్సింహ్మారెడ్డి, పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు కల్లు విష్ణువర్దన్‌రెడ్డి, డివిజన్ బిజెవైఎం సెక్రటరీ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం ముస్తాబయింది

### ఆలయ ఈవో లావణ్య పర్యవేక్షణలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :శ్రీ హనుమజ్జయంతి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయం ముస్తాబయింది. ఆలయాన్ని ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ తో పాటు క్యూ లైన్లు ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణకు అదనపు స్వీపర్లూ, సేవా టికెట్ల జారీకై ప్రత్యేక బుకింగ్ కౌంటర్ల ను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో ఎన్ లావణ్య ప్రకటనలో తెలిపారు. ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం మంచినీరు, మజ్జిగ, ఉచిత ప్రసాద వితరణతో పాటుగా క్యూ లైన్ల వద్ద భద్రత నిమిత్తము, తొక్కిసలాట జరుగకుండా ప్రత్యేక సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. వి.ఐ.పిల దర్శనార్థం ప్రత్యేక ప్రోటోకాల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగినది. భక్తులను ఆహ్లాద పరచుటకు సమయానుకూలంగా కళాకారులచే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాటు చేయాడం జరిగినది.ఉచిత ప్రసాదములతో పాటు పులిహోర, లడ్డు, వడ ప్రసాదములు కూడా భక్తుల రద్దీకి అనుగుణంగా తయారు చేయడానికి అలయ సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగినది.శ్రీ హనుమజ్జయంతి సందర్భంగా ఉ. 5.00 గం.లకు శ్రీ స్వామి వారికి ప్రత్యేక సింధూర అభిషేకము, అలంకరణ అనంతరము ఉ.7.00 గం.ల నుండి సాధారణ దర్శనములు, ఆకు పూజలు, అర్చనలు నిర్వహించబడును.సా. 6.30 ని.లకు శ్రీ స్వామి వారి రథోత్సవము పురవీధుల గుండా నిర్వహించబడును.

# మనిషిని మహోన్నతుడిగా తీర్చిది విద్య ఒక్కటే

### మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



కాప్రా, మేజర్ న్యూస్ : మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.అందరికీ విద్యను అందించేలా కృషిచేసిన మహానీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే 198 జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సైనిక్ పూరి లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది పూలే అని అన్నారు.చదువు లేనిదే జ్ఞానం లేదని, జ్ఞానం లేనిదే పురోగతి లేదని అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే గుర్తుచేశారు. విద్యావ్యాప్తి ద్వారానే కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించవచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,మాజీ మండల శాసనసభ్యులు రామచంద్రరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శిరీష సోమశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవియాదవ్,పన్నాల దేవేందర్ రెడ్డి, జేర్రిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు,గొల్లూరి అంజయ్య,నాయకులు సోమశేఖర్ రెడ్డి, సాయి జన్ శేఖర్, రజినీకాంత్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మణెమ్మ, బల్ రాజు,మర్రి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీకే మహేష్ ముదిరాజ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో సాంకేతికత సాయంతో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధిపై శిక్షణ

### ప్రధాన శిక్షకులుగా పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్తలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో అధునాతన సాంకేతికత (మోల్ సాఫ్ట్) సాయంతో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధిపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 'మాలిక్యులర్ డాకింగ్, వర్చువల్ స్క్రీనింగ్' పేరిట శుక్రవారం నిర్వహించిన ఒకరోజు కార్యశాలలో ప్రధాన శిక్షకులుగా పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ అప్లికేషన్ సైంటిస్టులు ఆదిత్య మిశ్రా, డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్ వ్యవహరించారు. కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీ లో పాల్గొనే వారికి ఆచరణాత్మక నైపుణ్యాలను సమకూర్చడం లక్ష్యంగా నిర్వహించిన ఈ వర్క్ షాపులో ఔషధ ఆవిష్కరణ ప్రక్రియలను అనుకరించడానికి, క్రమబద్ధీకరించానికి ప్రముఖ మాలిక్యులర్ మోడలింగ్ సాఫ్ట్ వేర్ మోల్ సాఫ్ట్ వాడకంపై ప్రధానంగా దృష్టి సారించారు. మోల్ సాఫ్ట్ ఐసీఎం సాధనాల కార్యాచరణలపై లోతైన శిక్షణను అందించారు.తద్వారా ఖర్చు తగ్గించడం, సులువుగా వినియోగించడం, ఔషధాభివృద్ధిలో మానవశక్తిని తగ్గించే విధానాలను వారు ప్రదర్శించారు. ఐసీఎం-ప్రో ఇంటర్ ఫేస్, ప్రత్యక్ష ప్రదర్శనల వంటివి ఇందులో పాల్గొన్న వారి అభ్యాస అనుభవాన్ని మరింత మెరుగుపరిచాయి. తొలుత, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులిద్దరినీ ఆహ్వానించి, సత్కరించారు. పరిశోధనలో అధునాతన కంప్యూటేషనల్ సాధనాలను వినియోగించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనా నాణ్యత, సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఈ శిక్షణను



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ ఎలగందుల సతీష్, డాక్టర్ విన్యాస్ మాయాస సమన్వయం చేసిన ఈ కార్యశాలలో అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు దాదాపు 25 మంది చురుకుగా పాల్గొని ఆచరణాత్మక అనుభవంతో పాటు ప్రశంసా పత్రాలను కూడా పొందారు. ఈ చొరవ, ఔషధ శాస్త్రాల రంగంలో ఆవిష్కరణ, ఆచరణాత్మక అభ్యాసాన్ని పెంపొందించడంలో గీతం యొక్క నిబద్ధతను ప్రతిబింబించింది.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గౌతంనగర్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆనాడు అంటరానితనం నిర్మూలనకు, బాల్య వివాహాలు రద్దుకు, బాలికలు చదువుకోవాలని ఆ దిశగా ఎంతో కృషి చేసిన మహనీయుడు అన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే : గున్నాల చంద్రశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అంటరానితనం, బడుగు బలహీన వర్గాల పిల్లల చదువు కోసం ఆనాడు సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడు, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నేత గున్నాల చంద్రశే ఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం సైనిక్ పురి లో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం లో పాల్గొని, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు..జ్యోతిరావుపూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని చంద్రశేఖర్ సూచించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం పాటుపడిన మహోన్నత నాయకుడు మహాత్మా జ్యోతిరావు పూలే : ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా:మేజర్ న్యూస్:అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన మహోన్నత నాయకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని సైనిక్ పురి చౌరస్తాలోనీ ఆయన విగ్రహానికి పూలమాల వేసి మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ తో కలసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి, మహిళల హక్కులసాధనకై, సామాజిక మార్పు కోసం పోరాటం చేసిన గొప్ప మానవత వాది మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు.నేటి యువతరం పూలే ఆశయా సాధనకు కృషి చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు ,ఉద్యమకారులు, బిసి నాయకులు, సంఘ సేవకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలమైన క్యాడర్ ఉన్న పార్టీ : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 45'వ స్థాపన దివస్ వేడుకలు ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో గౌతం నగర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కార్యకర్తలు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గౌతమ్ నగర్ భూత్ అధ్యక్షుడు రాదేశ్యామ్ పార్టీ జెండా ఆవిష్కరించరు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుటుంబం కూల పార్టీ కాదని జాతీయత జాతీయ సమైక్యత భావం కలిగిన పార్టీ అని అన్నారు. భారత్ మాతాకీ జై భారత్ అంటే మన దేశ భూమి అని , మాతాకీ జై అంటే మన వారసత్వ సంపద సంస్కృతికీ జై అని భావిస్తూ దేశం పట్ల అంకిత భావం కలిగినటువంటి కార్యకర్తలున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. భారత్ మాతాకీ జై అనే నినాదంతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలను సంరక్షిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న పార్టీ బిజెపి మాత్రమే అని రాజేశ్వరరావు తెలియజేశారు.అనంతరం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే 198'వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బాలేష్, రఘు ,సురేష్ ,అశోక్ ,శివ, గోపాల్, ఉషారాణి ,బేతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే కు ఘన నివాళి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిబా పూలే 198 వ జయంతి సందర్భం గా శుక్రవారం సైనిక్ పురి లోని ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో టీడీపీ నాయ కులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి బాఫఈ కార్యక్రమంలో కో- ఆర్డినేటర్ కరణం గోపి, నాయ కులు నర్సమ్మ, సతీష్ కుమార్, శివ, కులసంఘాల నాయకులు మల్లేష్ వంశ రాజ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, అప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓస్ యూనియన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

## కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్. అంబేద్కర్,మహత్మాజ్యోతిరావు పూలే జయంతిలను పురస్కరించుకుని టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం,హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జివో యూనియన్ కాంప్లెక్స్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విచ్చేసి,మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం అట్టడుగు వర్గాల అభ్యున్న తికి,న్యాయమైన సమాజ స్థాపనకు అంకితం చేయబడిందని,మన సమాజ ఆరోగ్యం, శ్రేయస్సుకు దోహదం చేయడంద్వారా అతని ఆదర్శాలను ప్రతిబింబించడానికి ఈ రక్తదాన శిబిరం ఎంతో దోహదం చేస్తుందన్నారు. టి.ఎన్.జి.ఓ. సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీలు ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉద్యోగులనుంచి సేకరించిన రక్తాన్ని ఎం.ఎన్.జె.,ఓ.జి.హెచ్.,కింగ్ కోఠి,ఐ.పి.ఎం.,తలసేమియా సిక్లే సెల్ సొసైటీలలు ర క్త నిల్వ కేంద్రాలతోకల్సి నిర్వహించారని,ఈరక్తంను సురక్షితమైన,సమర్ధవంతమైన సేకరణ జరిగిందని,అవస రమైన పరీక్షలు నిర్వహించడానికి ,రక్తదానం తర్వాత సంరక్షణ అందించడానికి వైద్య నిపుణులు పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులనుంచి సేకరించిన రక్తాన్ని అవసరమైన రోగులకు అందుబాటులో ఉంచబడుతుందన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులకు,వైద్య సిబ్బందికి, వాలంటీర్లకు యూనియన్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ శిబిరంలో టి.ఆర్.ఎం. ఐ.ఈ.ఎస్ .అధ్యక్షులు, ఎం.డి .ఫహీముద్దీన్,ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం,టి.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావులుకూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.సత్యనారాయణగౌడ్,కస్తూరి వేంకటేశ్వర్,సభ్యులు కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి,ఉమారెడ్డి,మురళిరాజ్,బి. శంకర్, టి.జి.ఓ.జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్,వివిధ జిల్లాల ప్రతినిధులు ఆశోక్ ,లక్ష్మణ్, విజయ్,సుమన్ ,రాజీవ్‌రెడ్డి,చంద్ర నాయక్,లక్ష్మణ్,వేంకటేశ్వర్,గోల్కొండ సతీష్,,జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్, కె.ఆర్.రాజ్‌కుమార్,జె. బాల్‌రాజ్, ఉమర్‌ఖాన్,ముఖీమ్,అహ్మద్ ,ముజీబ్ హుస్సేనీ సతీమణి సీమా ముజీబ్,సయ్యద్ అసదుద్దీన్,సయ్యద్ జమాల్ జహంగీర్,జహంగీర్ పాష,ఎం.డి. వహీద్ ,రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక భద్రతనిచ్చేది సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆరోగ్య భరోసానిచ్చేది, ఆర్థిక భద్రతనిచ్చేది సీఎం సహాయనిధి అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 127 రంగా రెడ్డి నగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన కలవల మరియమ్మ కేరాఫ్ ఎజ్రా (64), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే కె.వరమ్మ భర్త శ్రీధర్ (45) ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను ఆశ్రయించారు. వారి ఆర్థిక పరిస్థితి చలించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కలవల మరియమ్మ కేరాఫ్ ఎజ్రా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే కె.వరమ్మ లకు ఒక్కొక్కరికి రూ.2,00,000 లక్షల రూపాయల చొప్పున ఎల్ఓసీ మంజూరు చేయించారు. శుక్రవారం మంజూరైన ఆర్థిక సహాయాన్ని పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం పాపన్న హస్తముల ఆదుకుంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రంగరాయ ప్రసాద్, మాజీ కో- ఆప్షన్ సభ్యులు సలీమ్, నాయకులు సుధాకర్, యూత్ నాయకులు ఎర్వ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత స్టడీ సెంటర్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## - జ్యోతీరావు పూలేకు నివాళులు.. - పలు అభివృద్ధి పనులను కోరుతూ సీఎన్.రెడ్డి వినతి పత్రం అందజేత



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఎస్‌పీఆర్‌హిల్స్‌లో నిర్మితమైన సెంటర్ ఫర్ దళిత స్టడీస్ సెంటర్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం సందర్శించారు. ఈ మేరకు ఆయన సెంటర్‌లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించిన అనంతరం చేపట్టాల్సిన పనులు, ప్రారంభోత్సవం విషయాలపై చర్చించారు. అనంతరం జ్యోతీరావ్ పూలే జయంతి రోజును పురస్కరించుకొని ఆయన చిత్ర పఠానికి బట్టి విక్రమార్క ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ప్రజలు ముఖ్యంగా మహిళలకు సామాజిక న్యాయం, సమానత్వం కల్పించడంలో జ్యోతీరావ్ పూలే చేసిన పోరాటాలను గుర్తు చేస్తు ఆయన చేసిన మార్గానిర్దేశంలో నడువడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరిస్తు కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఉపముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావ్, ఎస్సీ కార్పొరేషన్ డవ్‌లప్‌మెంట్ హైదరాబాద్ కమీషనర్ ఎన్.శ్రీధర్ ఐపీఎస్, సీడీఎస్ చైర్మెన్ మల్లేపల్లి లక్ష్మయ్య సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్ష్యులు వెంకటస్వామి, ఎస్సీ కార్పొరేషన్ డవ్‌లప్‌మెంట్ శాఖ హైదరాబాద్ జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీ అభివృద్ధికి కృషి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీ అభివృాఎద్ధికి తాను ఎల్లవ ళలా కృాఎషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారంలో ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీలో పర్యటించి డ్రైనేజి సమస్యను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృాఎద్ధి చెందలేదన్నారు. ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృాఎష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,పల్లి నరేష్ రెడ్డి, కృాఎష్ణ గౌడ్, సురేందర్, రామానాయుడు, శ్రీధర్, విజయ్, కుమార్, సాగర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రజల మద్దతు భాజపాకే ఉంది



సనత్ నగర్,మేజర్ న్యూస్:దేశవ్యాప్తంగా ప్రజల మద్ధతు భాజపాకే ఉందని ఆ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గ నేతలు అన్నారు. భాజపా నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఆకుల మహేశ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.సనత్ నగర్ లోని జైభారతి హై స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరైన నాయకులు బాలనరసింహ, లింగంపల్లి నర్సింగ్ రావు కమలం వువ్వు జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పని చేస్తోందన్నారు.సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదాన్ని నిజం చేసి చూపిస్తోందన్నారు.అందుకే కుల,మత,వర్గ, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజలంతా భాజపాను ఆదరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దయానంద్, ఉమా,శ్రీనివాస్ రావు, సుమన్, కుషాల్, సుధాకర్, చంద్రకుమార్,నరేష్,సుబ్బారావు,మురళి, చిన్నమ్మ,లక్ష్మణ్,అమర్నాథ్ మోగి,వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేకంలో : ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; మోండా డివిజన్ లోని పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన మహా కుంభాభి షేకం లో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. 40 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే కుంభాభిషేకం శుక్రవారం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణ తో ఎంతో వైభవంగా నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ చైర్మన్ నర్సా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృాఎష్ణ, నాయకులు నాగులు, రాములు, మహేష్ యాదవ్, కిషోర్ కుమార్, జయరాజ్, ఆలయ సభ్యులు నరేందర్ రెడ్డి, గోవిందన్, నరేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



కాప్రా:మేజర్ న్యూస్: కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సూర్య మల్టి స్పెషాలిటీ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కమలా నగర్ వెల్ఫేర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత అర్థో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందనీ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థోపెడిక్,షుగర్, బీపీ,టెస్టు లతోపాటు ఇతర టెస్టు లను నిర్వహించినట్లు తెలిపారు.ఉదయ 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వైద్య శిభిరం కొనసాగిందని తెలిపారు కమలా నగర్,మహేష్ నగర్ కాలని వాసులు పెద్ద ఎత్తున హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ జగదీష్ బాబు,డాక్టర్ ఆశిష్ ఆర్థోపెడిక్, డాక్టర్ సాయి మౌళి, డాక్టర్ చంద్రలేఖ ,బొజ్జ రాఘవ రెడ్డి, సి ఎన్ రావు,పైళ్ల శంకర్ రెడ్డి,ఎం వి ఆర్ దత్తు, పెంటయ్య గౌడ్, మధుసూధన్ రెడ్డి,మనోహర్ రావు, జనార్ధన్ గౌడ్,కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# లిబర్టీ ప్లాజాలో ఇండియన్ బ్యాంక్ ఉద్యోగుల బారి ప్రదర్శన




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఇండియన్ బ్యాంక్ ఉద్యోగుల సమస్యలను పరిష్కకరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు శుక్రవారం హైదరాబాద్ లోని లిబర్టీ ప్లాజాలో ఉన్న ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్, జోనల్ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో ప్రదర్శన నిర్వహించారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్స్ (ఎఫ్ ఐ బి ఇ యు ) పిలుపు మేరకు హైదరాబాద్ జంట నగరాల్లో పనిచేస్తున్న ఇండియన్ బ్యాంక్ వందలాదిమంది ఉద్యోగులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇండియన్ బ్యాంక్ లో ఉన్న సాధారణ ఖాళీలలో క్లరికల్ స్టాఫ్, సబ్-స్టాఫ్, స్వీపర్లు, డ్రైవర్లను తగినంతగా నియమించాలని, అలహాబాద్ బ్యాంక్ ను ఇండియన్ బ్యాంక్ విలీనం చేసిన తర్వాత ఉద్యోగులకు ఇంటిగ్రేటెడ్ ట్రాన్సఫర్ పాలసీని, పెండింగ్ ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేట్టాలని, బ్యాంకులో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు, బోనస్ చెల్లించాలని, బ్యాంకులో ఉన్న శాశ్వత ఖాళీలలో తాత్కాలిక ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులను ఉద్దేశించి ఎఫ్ ఐ బి ఇ యు సెక్రటరీ జనరల్ ఇ.అరుణాచలం మాట్లాడుతూ.. 1997-2000 మధ్య కాలంలో బ్యాంక్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇండియన్ బ్యాంక్ నియామకాలపై నిషేధం విధించారని, సిబ్బంది, అధికారుల సహకారంతో బ్యాంక్ వేగవంతమైన పురోగతిని సాధించిందని అన్నారు. అయినప్పటికీ సబ్ స్టాఫ్, స్వీపర్ల నియామకం పూర్తిగా జరగలేదని, బ్యాంకు కొంతవరకు క్లరికల్ సిబ్బందిని నియమిస్తున్నప్పటికీ, శాఖలలో వృద్ధి, వ్యాపారం, పని ఒత్తిడితో పోలిస్తే ఇది సరిపోదన్నారు. క్లరికల్, సబ్-స్టాఫ్, సెక్యూరిటీ గార్డ్, డ్రైవర్లు, స్వీపర్స్ వంటి అన్ని కేడర్లలో అవార్డు సిబ్బందిని తగినంతగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అలహాబాద్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ విలీనం చేసి ఐదేళు గడిచినా ఉద్యోగులకు అవార్డు కోసం ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్ పాలసీపై సంతకం చేయడంలో యాజమాన్యం ఆలస్యం చేస్తోందని విమర్శించారు. బ్యాంక్ కారుణ్య నియామకం కోసం మరణించిన సిబ్బంది కుటుంబ సభ్యుల అనేక దరఖాస్తులు యాజమాన్యం వద్ద పెండింగ్ ఉన్నాయని, ఆ దరఖాస్తులను పరిశీలించి వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు. అనేక ఏళ్లుగా యాజమాన్యం వద్ద పెండింగ్ ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ (ఎ ఐ బి ఇ ఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ... తాత్కాలిక ఉద్యోగుల సమస్యలతో సహా బ్యాంకులో ఉద్యోగ నియామకాల కోసం ఆందోళన చేస్తున్న ఉద్యోగులను అభినందించారు. ఇటీవల హైదరాబాద్ ఎ ఐ బి ఇ ఎ జాతీయ కార్యవర్గ సమావేశం జరిగిందని, బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించామని, ఆ సమస్యలను ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించిందని చెప్పారు. ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎపి, టిఎస్) జనరల్ సెక్రటరీ పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ .. బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు వారి నిబద్ధతను అభినందించారు. మార్చి 4వ తేదీన ఫరీదాబాద్ సమావేశమై, చర్చల సమయంలో నిర్ణయించిన 54 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తూ ఆందోళన కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించిందన్నారు. ఈ మేరకు సమ్మె డిమాండ్ అన్నింటినీ ప్రస్తావిస్తూ అన్ని శాఖల నుండి ఇండియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఓకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. పెండింగ్ ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 19న అన్ని జోనల్, ఎఫ్.జి.ఎం కార్యాలయాల ముందు ధర్నాను, చివరకు ఏప్రిల్ 25న ఒక రోజు సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఉద్యోగ నియామకాలను కోరుతూ మరిన్ని సమ్మెలకు సిద్ధంగా ఉండాలని ఆయన సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు ఎం.ఎస్.కుమార్ అధ్యక్షత వహించగా, యూనియన్ జాయింట్ జనరల్ సెక్రటరీ జి.నల్లప్ప రెడ్డి, మహిళా కౌన్సిల్ కన్వీనర్ జి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో సరికొత్త విప్లవం!

- మరింత సమర్థవంతమైన డెండ్రైటిక్ సెల్ థెరపీ,
- క్యాన్సర్‌తో పోరాడే టి-కణాలను ఉత్తేజితం చేసే చికిత్స,
- రోగుల రక్తం లోంచి తీసుకుని సేకరించే విధానం,
- దేశంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడే చవక,

హైదరాబాద్, మేజర్ న్యూస్ : క్యాన్సర్ మహమ్మారిపై పోరాటంలో మరో ముందడుగు పడింది. ఈ చికిత్సలో ఒక సరికొత్త విప్లవం వచ్చింది. శరీరంలోనే ఉండే డెండ్రైటిక్ సెల్ అనే కణాలను రక్తం నుంచి వేరు చేసి, వాటిని కాన్సంట్రేట్ చేసి తిరిగి ఎక్కించడం ఇందులోని ప్రధానాంశం. ఆ డెండ్రైటిక్ కణాలు.. మన శరీరంలో క్యాన్సర్ మీద పోరాడే టి-కణాలను ఉత్తేజితం చేస్తాయి, అలాగే మన శరీరంలో క్యాన్సర్ లేదా బ్యాక్టీరియాకు సంబంధించిన కణాలు ఎక్కడెక్కడో ఉన్నా, అన్నింటినీ గుర్తించి మరీ నాశనం చేస్తాయి. ఇదంతా ఒక విధమైన ఇమ్యునోథెరపీయే అయినా.. ఇప్పటివరకు ఉన్నవాటికంటే చాలా భిన్నమైనదని నగరంలో ఈ చికిత్సను అందిస్తున్న స్టెమ్ సెల్స్ రీజనరేటివ్ అండ్ రీసెర్చ్ ల్యాబ్స్ సంస్థ ప్రతినిధి ఆర్థోపెడిక్ సర్జరీ మరియు రీజెనరేటివ్ మెడిసిన్ ప్రొఫెసర్ డా. సదాత్ ఎ అల్అలి తెలిపారు.

క్యాన్సర్ మహమ్మారి మన దేశంలో విస్తృతంగా వ్యాపిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, 2022 సంవత్సరంలో మన దేశంలో కొత్తగా 14 లక్షలకు పైగా క్యాన్సర్ కేసులు నమోదుకాగా, 9 లక్షల మంది ఈ వ్యాధితో మరణించారు. క్యాన్సర్‌పై పోరాటంలో ఇప్పుడు ఒక సరికొత్త విప్లవం వచ్చింది. అదే డెండ్రైటిక్ సెల్ థెరపీ లేదా డీసీటీ. ఇందులో ఈ డెండ్రైటిక్ కణాలు నేరుగా క్యాన్సర్ కణాల మీద దాడి చేయడంతో పాటు.. మన శరీరంలో సహజంగానే క్యాన్సర్‌పై పోరాడే టి-సెల్స్ నిద్రాణంగా ఉన్నప్పుడు వాటిని ఉత్తేజితం కూడా చేస్తాయి. క్యాన్సర్‌కు మన దేశంలో పలు రకాల చికిత్సలు ఉన్నాయి. కీమోథెరపీ, మోనోక్లోనల్ యాంటీబాడీ థెరపీ లాంటివీ ఉన్నాయి. వీటన్నింటినీ కూడా డీసీటీతో కలిపి ఇస్తే.. వాటి ప్రభావం మరింత ఎక్కువ అవుతుంది, క్యాన్సర్ అంతకుముందు కంటే మరింత త్వరగా తగ్గుతుంది. డీసీటీని తొలిసారిగా 19వ శతాబ్దంలో కనుగొన్నారు. 2010లోనే దీనికి యూఎస్ఎఫ్‌డీఏ నుంచి అనుమతి కూడా లభించింది. ముఖ్యంగా మెటాస్టాసిస్ వచ్చిన ప్రోస్టేట్ క్యాన్సర్ చికిత్సలో దీన్ని ప్రముఖంగా వాడారు. అంటే ప్రోస్టేట్‌లో క్యాన్సర్ మొదలై, శరీరంలోనే వేరే భాగంలోకి కూడా వ్యాపించినప్పుడు..(సెకండరీస్ వచ్చినప్పుడు) ఇది ప్రభావవంతంగా పనిచేసింది. ఇతర క్యాన్సర్ చికిత్సలన్నింటి కంటే కూడా ఈ డీసీటీ చికిత్స చాలా ప్రభావం చూపిస్తుంది. పైపెచ్చు, దీనివల్ల ఇతర చికిత్సల్లో ఉన్నట్లుగా



దుష్ప్రభావాలు కూడా ఏమీ ఉండవు. ఈ చికిత్స తీసుకున్నప్పుడు రోగి జీవితకాలం, జీవిత నాణ్యత కూడా గణనీయంగా పెరుగుతాయి. ఇది శరీరంలో క్యాన్సర్ కణితి భారాన్ని 65%కు పైగా తగ్గిస్తుంది. క్యాన్సర్ ప్రాథమిక దశలో ఉన్నప్పుడే ఈ చికిత్స తీసుకుంటే... ఇతర చికిత్సల కంటే మెటాస్టాసిస్ వచ్చే అవకాశాలను నాలుగు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా తగ్గిస్తుంది. కీమోథెరపీ రేడియోథెరపీ లాంటి చికిత్సల సామర్థ్యాన్ని కూడా ఈ డీసీటీ 2-3 రెట్లు ఎక్కువగా పెంచుతుందని శాస్త్రీయంగా రుజువైంది. ఇది చాలా సురక్షితమై నది, రోగులు ఈ చికిత్సను తట్టుకోగలరు కూడా.

ముందుగా రోగుల రక్తాన్ని 5-10 ఎంఎల్ చొప్పున సేకరిస్తారు. అలాగే క్యాన్సర్ కణితి కణజాలాన్ని కూడా తీసుకుంటారు. తర్వాత 5-7 రోజుల పాటు ల్యాబ్‌లో ప్రాసెస్ చేసిన తర్వాత 10 మిలియన్ల డెండ్రైటిక్ కణాలను వేరు చేస్తారు. వాటిని చర్మం కింద గానీ, కండరాల్లోకి గానీ, నరాల్లోకి గానీ.. లేదా నేరుగా కణితిలోకి గానీ ఇంజెక్షన్ రూపంలో పంపుతారు. సాధారణంగా మొదటి మూడు నెలల్లోనే ఫలితాలు కనపడడం మొదలవుతుంది. పూర్తి ఫలితాలు రావాలంటే మాత్రం 6 నుంచి 9 నెలల వరకు పడుతుంది. మన దేశంలో ఈ తరహా చికిత్సను అందించే ల్యాబ్స్ ఉండడమే చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక లాంటి దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ కలిపి ఒక్క హైదరాబాద్ లోనే ఈ ల్యాబ్ ఉంది.దీన్ని అమెరికాలోని ఇల్లినోయిలో ఉన్న యూఎస్ కన్సల్టెన్సీ ఫర్ అప్లైడ్ రీసెర్చ్ అనే అగ్రగామి సంస్థతో కలిసి 1999లో ఏర్పాటు చేశారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి 3-4 డోసుల చొప్పున ఈ ఇంజెక్షన్లు ఇస్తారు. లేదా ప్రతి మూడు నాలుగు వారాలకు 10 ఇంజెక్షన్లు ఇస్తారు.

## పూలేకు కార్పొరేటర్ దంపతుల ఘన నివాళి ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం ఎమ్మెల్యే హైదర్ గూడా ఎమ్మెల్యే క్వార్టర్స్ చౌరస్తాలో పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించి, పలువురు బీసీ నేతలతో కలిసి వారి సేవలను కొనియాడారు. పూలే దంపతులు తమ త్యాగాలతో బడుగుల హృదయాలలో నిలిచిపోయారని అన్నారు. వారు చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ గౌడ్, రాజేంద్రప్రసాద్, ప్రియ రాజ్, పూర్ణచందర్, జిల్లా శివ, ఫారుక్, సంజీవరెడ్డి, రమేష్, మహేష్, మన్సూర్,జైస్వాల్, ప్రదీప్ రెడ్డి, బిందియ,,ఓం ప్రకాష్, బాలకృష్ణ,శేఖర్, సాయి, సందీప్, అజార్, అఖిల్, హసన్ ఖాద్రి, జగదీష్, ఆదర్శ పాల్గొన్నారు.

## సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిబాపూలే 198'వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ లోని పోలింగ్ బూత్ నెంబర్ - 7 లో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలే అంటరానితనం , కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారు అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు సమానంగా చూశారు. వారి భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించ్చారన్నారు. ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ పూలే బాటలో నడుస్తూ "బేటి బచావో' బేటి పడావో" అంటూ మహిళల సంరక్షణ తోపాటు వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని రాజేశ్వర రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్శనపల్లి సూర్యారావు, డివిజన్ నాయకులు అనంత నాగరాజు, కట్టా శంకర్ రెడ్డి, కోడి చెర్ల రాఘవేందర్ సంతోష్ గుప్తా, కిరణ్ కుమార్, రమణారెడ్డి, ప్రశాంత్, ఫణీంద్ర శర్మ, వినయ్ కుమార్, మంజునాథ్, శేఖర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూకట్ పల్లీ డివిజన్ 7'వ బూత్ అధ్యక్షుడు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 7'వ పోలింగ్ బూత్ లో ఘనంగా నిర్వహించారు.కూకట్ పల్లి డివిజన్ పోలింగ్ బూత్ నంబర్ - 7 లో నిర్వహించిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ..భారత్ మాతాకీ జై భారతదేశ ప్రజల యొక్క సంక్షేమని కోరుతూ అభ్యున్నతికి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలలో దిగ్విజయంగా నిర్వహిస్తూ ప్రపంచానికి ఆదర్శవంతంగా మన భారతదేశం నిలుస్తుందని తెలియజేశారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్శనపల్లి సూర్యారావు, డివిజన్ నాయకులు అనంత నాగరాజు, కట్టా శంకర్ రెడ్డి, కోడిచెర్ల రాఘవేందర్ సంతోష్ గుప్తా, కిరణ్ కుమార్, రమణారెడ్డి, ప్రశాంత్, ఫణీంద్ర శర్మ, వినయ్ కుమార్, మంజునాథ్, శేఖర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకుందాం

## రెడి టు సర్వ్ ఫౌండేషన్‌లో వృద్దులకు చేపూరి శంకర్ అన్నదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రెడీ టు సర్వ్ ఫౌండేషన్‌లో వృద్దులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. పిల్లలకు జన్మనిచ్చిన ఎంతో మంది వృద్ధ తల్లిదండ్రులు ఉంటున్నటువంటి ఫౌండేషన్ ను పవిత్ర దేవాలయంగా భావిస్థానని అందులో భాగంగానే తన పుట్టిన రోజున హంగు ఆర్భాటాలకు పోకుండా సామాజిక కార్యకర్తగా సమాజ హితం కోరుతు వృద్దులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేసి వారికి సేవ చేసే భాగ్యం పొందానని ఈ సందర్భంగా చేపూరి శంకర్ పేర్కొన్నారు. నేడున్న పరిస్థితుల్లో పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను చూసుకోవడానికి ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని ఇది మంచి పద్దతి కాదన్నారు. పిల్లలను పెంచి పెద్ద చేసి పెద్ద స్థాయికి తీసుకువెళ్లిన తర్వాత కూడా వృద్యాప్యంలో వారికి తోడు నీడగా ఉండకుండా తీరిక లేని ఉద్యోగాల పేరుతో వారిని చూసుకోకుండా వృద్దాశ్రమాలకు తరలించడం మంచి పద్దతి కాదని శంకర్ అభిప్రాయ వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను బాధ పెట్టకుండా ఉండడమే వరంగా భావించాలన్నారు. సమాజంలోని యువత పుట్టిన రోజుల పురుతో హంగు ఆర్భాటం చేయకుండా వృద్దాశ్రమాలు, ఆనాధాశ్రమాలలో తమ వంతు సేవలు అందించాలని ఈ సందర్భంగా చేపూరి శంకర్ విజ్ఞప్తి చేశారు.

# కేఎఫ్సీ ఇండియా.. క్యారీమినాటి తమ తాజా కల్ట్ కో-క్రియేషన్‌గా సాసీ పాప్‌కార్న్

## తొలిసారి కేఎఫ్సీ ఎక్స్, యూట్యూబర్ సాసీ వ్యక్తిత్వాన్ని అనుసంధానం చేస్తుంది

హైదరాబాద్, మేజర్ న్యూస్: కేఎఫ్సీ ఇండియా భారతదేశంలోని అతిపెద్ద జెన్జీ యూట్యూబర్ క్యారీమినాటితో తొలిసారి భాగస్వామ్యంతో సరికొత్త మెనూను అందుబాటులోకి తెచ్చింది. అపూర్వమైన ఆవిష్కరణలో క్యారీమినాటి (అకా అజే నగర్) కలిసి కేఎఫ్సీ ఇండియా అత్యుత్తమ, ఫింగర్ లికింగ్ చక్కని సాసీ పాప్కార్న్ను విడుదల చేసింది. కేఎఫ్సీ కిచెన్లలోకి తొలిసారిగా, జెన్జీ ఐకాన్ ప్రవేశిస్తోంది. ప్రస్తుతం 67 మిలియన్ల మంది ఫాలోయర్లు ఉన్న క్యారీమినాటి ఉత్పత్తికి తన పేరును మాత్రమే ఇవ్వలేదు – అతను తన ట్రేడ్మార్క్ సాసీనెస్, తన సొంత అభిరుచిని (అక్షరాలా) కేఎఫ్సీ కిచెన్లోకి తీసుకువచ్చారు. ఫలితం? ఇంటర్నెట్ తరం కోసం తయారుచేసిన స్నాక్. ఇంటర్నెట్లో అత్యంత ఇష్టమైనది అందుబాటులోకి వచ్చింది. సాసీ, క్రంచీ, సౌకర్యవంతమైన సూటిగా ఎపిక్, కేఎఫ్సీ ఎక్స్ క్యారీమినాటి సాసీ పాప్కార్న్ చికెన్ ప్రియులకు ఇష్టమైన బైట్ పరిమాణంలో ఉండే చికెన్ పాప్కార్న్ క్యారీ సాసీ వ్యక్తిత్వాన్ని అత్యంత లావుగా ఉండే విధంగా తయారైంది. చికెన్ పాప్కార్న్ ఐకానిక్ రుచిని స్పైసీ టాంగీ నాష్విల్లే సాస్లో కలపడం ద్వారా క్యారీ-ఎడ్‌ను ముందుకు తీసుకువస్తోంది. బ్రాండ్ కోసం మొట్టమొదటి ప్రయత్నంగా, సాసీ పాప్కార్న్ లిమిటెడ్ ఎడిషన్ ప్యాకేజింగ్లో అందుబాటులోకి వస్తుండగా, దీని ప్యాక్పై యూట్యూబర్ కనిపిస్తాడు. ఓహ్, మేము ఇది ఇంకా చెప్పలేదా? ఇది స్పార్క్- క్యారీమినాటి




ఆలోచన తో వస్తోంది. అతని అన్ని గేమర్ స్నేహితుల కోసం, వారు విరామం తీసుకోకుండా లేదా చేతులకు అంటించుకోకుండా, తమ ఇష్టమైన కొత్త స్నాక్స్ను ఆస్వాదించాలను కుంటున్నారు.నేటి నుండి, కేఎఫ్సీ ఎక్స్ క్యారీమినాటి సాసీ పాప్కార్న్ భారతదేశం వ్యాప్తంగా పరిమిత సమయం వరకు అందుబాటులో ఉంటుంది. కేవలం రూ.199 ప్రారంభమయ్యే ధరలో చికెన్ ప్రియులు, క్యారీమినాటి స్టాన్స్, సాసీ సోల్స్, స్నాక్ హెడ్స్ను- ఇప్పుడే పొందండి .కేఎఫ్సీ క్యారీమినాటి తాజా విడుదల అన్ని 1200+ కేఎఫ్సీ రెస్టారెంట్లలో డైన్-ఇన్ టేక్అవే కోసం, కేఎఫ్సీ యాప్ ద్వారా, వెబ్సైట్లో (://.../) ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్లలో అందుబాటులో ఉంది. కనుక, కేఎఫ్సీ ప్రియులు, క్యారీమినాటి అభిమానులు,పరిమిత ఎడిషన్ సాసీ పాప్కార్న్ ను ఇప్పుడే పొందండి!

# బిఆర్ఎస్ రజతోత్సవ మహా సభను దిగ్విజయం చేద్దాం

## బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃనెల 27వ తేదీ ఆదివారం జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ల నేపద్యంలో శుక్రవారం వనస్థలిపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. వరంగల్ సభ నేపద్యంలో పలువురు నాయకులు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇట్టి సభకు వనస్థలిపురం డివిజన్ నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని చింతల రవికుమార్‌తో పాటు పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, దూసరి మదుగౌడ్, ఆనంద్‌రాజ్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, జైపాల్‌రెడ్డి, కిషోర్‌కుమార్, విజయ్, ఇలియాస్, వాజిద్ అలీ, రవి, రాజేష్, డివిజన్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లత, పద్మ, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పనిచేస్తున్న మోదీ ప్రభుత్వం

## ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృూఎష్టిలో ఉంచుకొని అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెడుతుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం హిమాయత్ నగర్ డివిజన్లోని బగ్గీ కానా (పాత ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలో) గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..., నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృఎద్ధి చెందుతుందని, కేంద్ర పథకాలు నేరుగా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంటోనీ పిళ్లై, సాయి తదితరులు పాల్గొన్నారు



### అణగారిన వర్గాల శ్రేయస్సుకోసం అవిశ్రాంతంగా పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే-జిల్లా కలెక్టర్.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అణగారిన వర్గాల హక్కులు,మహిళోద్ధారణ,కుల వ్యవస్థ నిర్మూలన,సామాజీక సమానవత్వంకోసం ఆవిశ్రాంతంగా పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డా. ముకుందరెడ్డి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,రెవెన్యూ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్‌తో మంచి వ్యాయామం

## జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ ను సద్వినియోగం చేసుకోవాలి

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃస్విమ్మింగ్ చేయడం ద్వారా శరీరానికి కావాల్సిన పూర్తి వ్యాయామం అందుతుందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని సచివాలయనగర్‌లో ఉన్న జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్‌ను శుక్రవారం ఆయన సందర్శించి పర్యవేక్షించారు. వేసవి కాలంలో స్విమ్మింగ్ పూల్‌ను కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్విమ్మింగ్‌కు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్విమ్మింగ్ పూల్ సిబ్బందికి కార్పోరేటర్ పలు సూచనలు చేశారు.




'టీపీఎస్కే' పూలే జయంతిః సుందరయ్య విజ్ఞాన కేంద్రం(బాగ్‌లింగంపల్లి)లో టీపీఎస్కే ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు.జి.రాములు(గౌరవాధ్యక్షులు),భూపతి వెంకటేశ్వర్లు(రాష్ట్ర అధ్యక్షులు) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మే 5నుండి 22వరకు సమ్మర్‌క్యాంపును బాలబాలికలకోసం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బాలోత్సవం నిర్వాహకులు ఎస్వీకేలో నిర్వమించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. సోమయ్య, సుజావతి, రూపారుక్మిణి,బ్రాహ్మణి తదితరులు ఈ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు.

## సామాజిక మార్పు కొరకు పోరాటం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే : నిత్యానందరావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినూత్న ఆలోచనలతో సామాజిక మార్పు కొరకు పోరాటం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే సామాజిక స్ఫూర్తిదాతగా సమాజంలో నిలిచిపోయారని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. శుక్రవారం జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయంలో స్ఫూర్తిదాతలకు నీరాజనం పేరిట బి.సి., ఎస్.సి., ఎస్.టి. సెల్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ విద్యాత్మక భవన ప్రాంగణంలోని జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలకు ఉపాధ్యక్షులు నిత్యానందరావు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజల అణచివేతకు వ్యతిరేకంగా వారి హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడుతూ సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి జ్యోతిబా పూలే చేసిన పోరాటం స్మరణీయమని అన్నారు. కొత్త ఆలోచనా విధానాల వల్ల సమాజాన్ని ఉద్ధరించిన వారే సామాజిక వేత్తలుగా గుర్తింపు పొందుతారని, ఆకోవలో పూలే అగ్రశ్రేణికి చెందినవారుగా ఉంటారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన చరిత్ర, సంస్కృతి శాఖ అధ్యాపకులు డా. ఎం.ఎ. శ్రీనివాసన్ మాట్లాడుతూ గతంలో స్ఫూర్తిదాతలు చేసిన ఉద్యమాలను వర్తమానంలో మనం స్మరించుకుంటూ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు అధ్యక్షత వహించారు. విశ్వ విద్యాలయంలోని జానపద కళలశాఖలో అధ్యాపకులుగా పనిచేస్తున్న గంగాధర్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది వేడుకలలో భాగంగా కళారత్న పురస్కారాన్ని అందజేసిన సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు వారిని శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయంలోని వివిధ విభాగాల విద్యార్థినీ విద్యార్థులు జ్యోతిబా పూలే పై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. రంగస్థల విభాగానికి చెందిన విద్యార్థులు జ్యోతిరావు పూలే జీవిత పోరాటంపై ప్రదర్శించిన నాటకం ఆద్యంతం ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి బి.సి. సెల్ డైరెక్టర్ డా. కె. రత్నశ్రీ స్వాగతం పలుకగా, ఎస్.సి.ఎస్.టి సెల్ డైరెక్టర్ డా. విజయ్ పాత్ లోత్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : మహాత్మా జ్యోతిరావు పూలే 139 వ జయంతి వేడుకలు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక అన్యాయాలపై కులం , వర్గం, రంగు ఆధారంగా పాతుకుపోయిన వివక్షత విధానాలపై, సామాజిక కట్టుబాట్ల పరివర్తన కోసం అణిచివేత సంకెళ్ళను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించిన మొట్టమొదటి సంఘసంస్కర్త మహాత్మ పూలే అని తెలిపారు. వారి పోరాటాల ఫలితంతోనే నేడు వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని, శూద్రులు దళితులు అణగారిన వర్గాలకు సమానాక్కులు కల్పించాలని, కుల వ్యవస్థ రూపుమాపాలని ముందుకెళ్లడం జరిగిందన్నారు. అనగారిన వర్గాలు కులాల కోసం న్యాయపోరాటం నిర్ణయం తీసుకున్నాడని, మహిళలకు, నిమ్న కులాల వారికి విద్య దాని ద్వారా మాత్రమే సాధ్యమని జ్ఞానోదయం కలిగించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ కౌన్సిలర్ నర్సయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాస్, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు హరినాధరావు, సీనియర్ నాయకులు యాదగిరి, సిపిఐ గిరినగర్ శాఖ కార్యదర్శి యాకూబ్, నవీన్, డివిజన్ కాంగ్రెస్ బీసీ నాయకులు శివకుమార్, వెంకటేష్, గణేష్, రంగస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్త్రీ విద్య' కోసం శ్రమించిన జ్యోతిరావు పూలే : షేక్ జాన్ బీ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆనాటి కాలంలో స్త్రీ విద్య కోసం జీవితాంతం శ్రమించారని దళిత బహుజన మహిళ సేవా సంఘం ప్రధాన కార్య దర్శి షేక్ జాన్ బీ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరా వు పూలే జయంతి సందర్భంగా సైనిక్ పురి చౌరస్తాలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..సమాజంలో మూఢత్వాన్ని తొలగించి, బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమానికి జ్యోతిరావు పూలే చేసిన కృషి నిజంగా అభినందనీయం, స్ఫూర్తిదాయకమన్నారు.



## గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది మహాత్మా జ్యోతిరావు పూలే

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి



మియాపూర్,మేజర్ న్యూస్ : జీవితంలో తాను చెప్పింది ఆచరించిన గొప్ప మనిషి వ్యక్తి విద్యావేత్త, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చందానగర్ లోని డఫ్ అండ్ డమ్ (చెవిటి మూగ) పాఠశాలలో జయంతి వేడుకలను ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రామస్వామి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అని, కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి మెర్సీ, అధ్యాపకురాలు శోభా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌండిన్య నందూరి వెంకటేశ్వరరాజు, పాలం శ్రీను, బాలరాజు, జనార్ధన్, జిల్ మల్లేష్, సుబ్బయ్య, చంద్రశేఖర్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'తెలంగాణ ఆర్ట్, కల్చరల్ ఫెస్ట్'





రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః , అనిత హరి -వీఎస్ఎల్ విశువల్ ఇంటర్నేషనల్ ఆర్ట్ గ్యాలరీ(ఆర్ట్ ద్వారా సమాజసేవ, /బంజారాహిల్స్),సహాయ ఫౌండేషన్ ,కళానిధి ఆర్ట్స్(రజనీ లిజు,యాంకర్),సంయుక్త ఆద్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ ఆర్ట్ అండ్ కల్చర ల్ ఫెస్ట్ -2024 ఘనంగా నిర్వహించారు. తాజ్‌వివన్టా బేగంపేట , సిమీవరల్డ్ బంజారాహిల్స్, తదితర వేదికలపై 7రోజుల పాటు ఈ కార్యక్రమాలను జరిగాయి. బోనాలు ఫెస్టివల్, తెలంగాణ వారసత్వ సంపదను ప్రతిబింబించే తెలంగాణ కళారూపాలు-ఒగ్గుకథ, డప్పు, జానపదం , మ్యూజికల్ ఈవెంట్స్ ఈ సందర్బంగా నిర్వహించారు. ఆర్ట్ వర్క్‌షాప్,పెయింటింగ్స్-పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లోప్రభుత్వపాఠశాలల విద్యార్థులు, దివ్యాంగబాలలు పాల్గొన్నారు. కల్చరల్ డ్యాన్స్ ఫెస్టివల్ , పేరిణి, లంబాడా,భరతనాట్యం, ..ప్రాంతీయ నృత్యరూపకాలను ప్రద ర్శించారు. ఫ్యాషన్ సారీస్ వాక్ నిర్వహించారు. 7రోజుల పాటు 7రకాల కార్యక్రమాలు జరిగాయి. ఫ్యాషన్ వాక్, సంప్రదాయ దుస్తులతో ఫ్యాషన్ షో నిర్వహించారు. మోడర్న్ డ్రస్ ,పోచంపల్లి గద్వాల సారీస్‌తో ఫ్యాషన్‌షోతో చేనేత హస్తకళారూపాలను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు కృషిచేసారు. తెలంగాణ సంప్రదాయ విభిన్న వంటల వేడుకలను నిర్వహించారు. ఆర్ట్‌షో, ఛారిటీ ఎగ్జిబిసన్స్ నిర్వహించారు.

# పూలేకు ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హయత్ నగర్ మండల కేంద్రంలో ప్రారంభ స్వామి, ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాలకు హయత్ నగర్, మనసురాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ గజ్జి భాస్కర్ యాదవ్, హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాసులు, హయత్ నగర్ గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం, సిపిఐ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, మహిళా నాయకురాలు శ్రీదేవి, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గజ్జి శ్రీనివాస్ యాదవ్ హాజరై పూలే విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి నాయకులు బండారి భాస్కర్, హయత్ నగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు గంగని శ్రీనివాస్, పారంద మహేష్, పిట్టల జంగం ముదిరాజ్, శుభరాత్రి మధు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొంత యాదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణువర్ధన్, కార్యదర్శి కేరింగుల నరేందర్ గౌడ్, దాసరిమోని శ్రీధర్ ముదిరాజు, హయత్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకిటి బాలరాజు ముదిరాజ్, యువజన సంఘం అధ్యక్షులు లింగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతి జీవితాన్ని దార పోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే



హయత్ నగర్, మేజర్ న్యూస్: బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సామాజిక జన జాగృతి కమిటీ అధ్యక్షుడు సొంత బాబు అన్నారు. శుక్రవారం తెలియజేయండి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ దళిత సేన నాయకులు గుండె యాదగిరి, నల్ల జగన్, సురేష్, భాస్కర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల్లో అక్షర జ్యోతి వెలిగించిన మహనీయుడు పూలే

● మాజీ మేయర్ శాంతి, మాజీ ఉప మేయర్ శ్రీనివాస్

● మాజీ కార్పోరేటర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి






జవహర్ నగర్, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే ఎందరికో స్ఫూర్తి ప్రదాత అని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌లు అన్నారు. 1వ డివిజన్ మాజీ కార్పోరేటర్ మాకారపు రాజ్‌కుమార్ (యువరాజ్) ఆధ్వర్యంలో బృందావన్‌కాలనీలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి డివిజన్ ప్రజలతో కలిసి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....భారతదేశంలో మానవ హక్కుల్ని ప్రవేశ పెట్టిన తొలి వెలుగు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. అణగారిన వర్గాల్లో అక్షర జ్యోతి వెల్గించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. అనంతరం మల్కారం, ఫరానగర్, బృందావన్ కాలనీ, చర్చి మల్కారంలోని కాలనీల్లో జై బాపు జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. పలు కాలనీల్లో కాంగ్రెస్ జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. ముస్లిం నాయకులు ముఖ్య అతిథులను సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లెపల్లి సదానంద్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, చింతల శ్రీనివాస్, బృందావన్ కాలని అధ్యక్షులు ప్రసాద్, చర్చి మల్కారం ఉపాధ్యక్షులు రమణ, నాయకులు అబ్బు, అహ్మద్, హమీద్, పివిఎం రమేష్, అనీల్ గౌడ్, శేఖర్, రాజన్న, సరస్వతి, సంగీత పాండే, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 13న కేటీఆర్ మల్కాజిగిరికి రాక

## భాగ్యనంద్ రావు,అమీనుద్దీన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకు ని ఈ నెల 27న వరంగల్ లో జరుగనున్న రజతోత్సవ బహిరంగ సభకు మౌలాలి నుంచి నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని తెలంగాణ ఉద్యమకారుడు, మౌలాలి డివిజన్ సీనియర్ నేత మోనార్ భాగ్యా నం ద్ రావు, అమీనుద్దీన్ లు పిలువునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం మౌలాలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వరంగల్ లో నిర్వహిం చ నున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు జన సమీకరణ కోసం ఈ నెల 13 న మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీసాయి గార్డెన్స్ లో మల్కాజి గిరి నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యక ర్తల సమావేశం నిర్వహించనున్నారని తెలి పారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ హజరు కానున్నట్లు చెప్పారు. ఈ సమావేశా నికి మౌలాలి నుంచి భారీ సంఖ్య లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని భాగ్యనంద్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు మహ్మద్ ఉస్మాన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, ఉప్రశీ, వంశీ ముదిరాజ్, హబీబుద్దీన్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు

# విద్యను ఆయుధంగా చేసుకుని అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన దార్శనికుడు పూలే

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్య ను ఆయుధంగా అణచివేత కు వ్యతిరేకంగా పోరాడిన దార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిహెచ్ ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తా, హయత్ నగర్ లోని జ్యోతిబాపూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవల్ని గుర్తుంచుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, మహనీయుల వేడుకల నిర్వాహకులు పారంద స్వామి,ఎర్ర రవీందర్, బిజెపి నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు




కాప్రా:మేజర్ న్యూస్: చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు దోహదపడతాయని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ఆధ్వర్యంలో కాప్రాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో పాదచారుల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.యువత చలివేంద్రాల ఏర్పాటుకు కృషి ముందుకురావాలని పిలువునిచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త అంజి రెడ్డి,పెద్ది నాగరాజు గుప్త, పెద్ది శ్రీనివాస్ గుప్త,అజీజ్ ,అనిల్ కుమార్, భద్రగామ నరసింహ,ప్రవీణ్ కుమార్,మామిడి శ్రీనివాస్, రామలింగం, శ్రీనివాస్, మహమ్మద్ బాజీ భాష, స్వామి, ఉమా,మహిళా కార్యకర్తలు, ఉషారాణి, భవాని, మీనా, సంధ్య, మాధవి, రాణి, తదితరులు పాల్గొన్నారు

# మన్సూరాబాద్ నుండి పాత పోచంపల్లి రోడ్డును పునఃఅభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రికి వినతి

హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ పాత పోచంపల్లి రోడ్డును పునఃఅభివృాఎద్ధి చేయాలని డిల్లీలో కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు భూపేంద్ర యాదవ్ ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కలసి వినతిపత్రం అందజేశారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లో లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరించడానికి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విషయానికి సంబంధించి ఢిల్లీ నుండి ఎల్బీనగర్ వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తున్నందుకు కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# బడుగుల ఆశాజ్యోతి పూలే



హయత్ నగర్, మేజర్ న్యూస్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి స్వామి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ హయత్ నగర్ మండల సమితి కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఏఐటియుసి ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కర్నె సుజాత, ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి జ్యోతి, వివిధ శాఖల కార్యదర్శులు యమున, ఆర్ సౌజన్య, అనిత, కె.సౌజన్య, శ్రీధర్ రెడ్డి, రాములు, శ్రీకాంత్, రేణుక, మమత, శివ జ్యోతి ప్రజాసంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొలిపాక సాయి కిరణ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొలిపాక సాయి కిరణ్ నియమితులయ్యారు. ఈమేరకు సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెల్ల శ్రవణ్ కుమార్ గురువారం రాష్ట్ర కార్యలయంలో జిల్లా ఇంచార్జి కురాకుల రేణుకుమార్‌తో కలిసి సాయికిరణ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ...తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేస్తానన్నారు. జిల్లాలో సేవాదల్‌ను మరింత బలోపేతం చేసేలా కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈపదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు తెల్ల శ్రవణ్ కుమార్, ఇంచార్జి కురాకుల రేణుకుమార్ సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జ్యోతిరావుపూలేకి నివాళులర్పిస్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్‌రెడ్డి

**– అల్లాపూర్, మేజర్‌న్యూస్**

# కుల వివక్ష నిర్మూలన కోసం జ్యోతిరావు పూలే పోరాటం : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుల, మత, లింగ, వర్ణాలకతీతంగా ప్రతీ ఒక్కరికి విద్యా, మౌళిక హక్కులకు, కుల వివక్ష నిర్మూలన కోసం పోరాటం చేసిన గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావ్ పూలే అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. శుక్రవారం 130 సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల బస్ డిపో వద్ద జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలతా సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, వుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు వెంకటస్వామి, బీసీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కోల రాజు, ప్రధాన కార్యదర్శి ముద్దావురం మహేష్ యాదవ్, కోశాధికారి కె .సురేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి మదార్, సలహాదారులు మల్లయ్య, బిఎంఎస్ రాజు, అంజా గౌడ్, నర్సింహులు, ఉమాదేవి, కవిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. శక్తివంతమైన భారత సమాజ ఐక్యతను బలహీన పరుస్తున్న వర్ణ కుల వివక్ష నుంచి విముక్తి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితకాలం పోరాడారు. నవ సమాజ నిర్మాత, స్త్రీ అక్షరాస్యతకు, కుల-వర్ణ రహిత సమాజానికి పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త, బడుగుజనుల అభ్యున్నతికి పోరాటం చేసిన సామాజిక దార్శనికులు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. . బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్ చంద్రగిరి సతీష్, దోసకంటి వెంకటేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్‌లో వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్‌తో ఒగా వెల్ నెస్ సెంటర్‌లో ఫిట్ నెస్ న్యూ న్యూట్రీషియన్ సర్వీసులు లాంచ్

**మోడ్రన్ జిమ్ ఎక్విప్‌మెంట్స్ , బయోపిక్ థీమ్ ఫిట్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసిన ఆయుర్వేద నాచురల్ పద్ధతిలో తయారుచేసిన ఫుడ్ ప్రొడక్ట్స్ అందుబాటులో ఉంచిన నిర్వాహకులు**

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నగరం మేఘ వెల్ నెస్ సెంటర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ, డెంటల్ , ఫేషియల్ ఎస్తటిక్స్ అండ్ సర్వీసుల ను లాంచ్ చేసిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఫిజియోథెరపీ, డెంటల్ , ఫేషియల్ ఎస్తటిక్స్ అండ్ సర్వీసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓగా హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ మొదటి సంవత్సరం అనివర్సరి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథి లు గా తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , పలువులు ఎంటర్ ప్రిన్యియర్స్ ,ప్రముఖులు హాజరయ్యారు హాజరయ్యారు.మిసెస్ ఏసియా పసిఫిక్ శిల్పా కటారియా సింగ్ స్పెషల్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్ తో డెంటల్, ఫిజియథెరపీ, ప్రారంభించారు. హెల్త్ అండ్ న్యూట్రిషన్ పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలి అని, తను ఏర్ ఫోర్స్ లో ఉండటం వల్ల ఫిట్ నెస్, హెల్తీ లైఫ్ స్టయిల్ పై ఫోకస్ గా ఉంటన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఫిట్నెస్ కోసం ఇలాంటి సెంటర్ రావడం హైదరాబాదులోకి ఎంతో ఉపయోగకరమన్నారు. ఇవేకాకుండా మోడ్రన్ జిమ్ , స్పా, యోగ , ఎస్తటిక్ బ్యూటీ స్కిన్ సర్వీస్ లను అందిస్తున్నా మన్నరు ఓగా హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఎండి. ఈ సందర్భంగా ప్రజెంట్ జనరేషన్ బిజీ లైఫ్ స్టైల్ తో ట్రెస్ , మానసిక ఒత్తిడి లోనవుతుంటారనీ.. అలాంటి వారి కోసం ఆధునిక టెక్నాలజీతో లేటెస్ట్ వెల్ నెస్ సర్వీస్ లను హైద్రాబాద్ లో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు. పెరుగుతున్న హెల్త్ ఇష్యూస్ తో ప్రతి ఒక్కరు ఆరోగ్య పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా స్కిన్ హైయిర్, ఫిట్నెస్, హెల్తీ డైట్ స్ , డెంటల్ ఇష్యస్ ఇలా ఏ హెల్త్ ప్రాబ్లెమ్ అయినా వరల్డ్ క్లాసు ట్రీట్మెంట్స్ ను



అందిస్తున్న ఒగా వెల్లే సెంటర్ నిర్వాహకులను అభినందించారు. హైదరాబాదు గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వరల్డ్ క్లాసు వెల్లి సెంటర్లు మరిన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నా ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలన ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల పథకాలను అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు మంత్ర శ్రీధర్ బాబు. మహిళలు కోటీశ్వరులుగా చేయల్లన్నదే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. డా సంధ్య గోలి లాంటి యూ ఎస్ ఎ నుండి వచ్చి ఉమెన్ ఎంటర్ ప్రింటుటర్ హైద్రాబాద్ లో అంతర్జాతీయ స్థాయి వెల్ నెస్ హోలిస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంద్భంగా మిసెస్ ఏషియా బస్ఫిక్ శిల్పాకటారియా ప్రతి ఒక్కరి కి తమ లైఫ్ లో బాడీ వెల్నెస్, హెల్త్ ఎంత ముఖ్యమనీ వివరించారు.

# జేఎమ్ఆర్ ఫీలింగ్ స్టేషన్ ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి విజయవాడ హైవే అబ్దుల్లాపూర్ మెట్టు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన జే ఎమ్ ఆర్ మెట్టు ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు భిక్షమయ్య గౌడ్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# సామాజిక అసమానతలను రూపు మాపిన నాయకుడు జ్యోతీ రావు పూలే



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. అంటరానితనం, పీడిత వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచి సామాజిక న్యాయం కోసం పోరాడిన మహా నాయకుడు జ్యోతీ రావు పూలే అనికొనియాడారు కాంగ్రేస్ నాయకులు దూడల రవి గౌడ్. జ్యోతీరావ్ పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం హేమావతినగర్ కూడలిలో ఆయన చిత్రపటానికి కాంగ్రేస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు రమేష్ నాయక్, నర్సింగ్ రావు, సలాం యాఫై, సురేష్ గౌడ్, ఏ.యాదగిరి యాదవ్, ఇమ్రాన్, హనుమంత్ రావు, శశి కుమార్, బాబి, రషీద్, గౌస్, రాజమణి, మేరి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయం

## మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరపాక జేసుదాస్ చక్రవర్తి




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయమైనవని జవహర్‌నగర్ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరపాక జేసుదాస్ చక్రవర్తి అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్బంగా దళిత భవన్ ఎదురుగా మహనీయుల విగ్రహాల వద్ద పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ...పూలే గొప్ప సామాజిక, సంఘ సంస్కర్త అని, అణగారిన వర్గాల సంక్షేమానికి పూలే ఎంతో పాటుపడ్డారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మొగిలిపాక పర్శరాం, మొగిలిపాక వెంకటేష్, సురెందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను, దురాచారాలను పార్రదోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అవిజె జేమ్స్, ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్, కోశాధికారి మట్టా నర్సింలు, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, దళిత నాయకులు కాటం దేవయ్య, భూరూ రవి, వేముల జానయ్య, కల్మూరి కురుమయ్య, బుచ్చయ్య, బాలరాజు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ శ్రవణ్ జన్మదిన వేడుక

## -వృద్ధాశ్రమంలో పండ్లు, పాలు, బ్రేడ్ పంపిణి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరవల్లి శ్రవణ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఓల్డ్ నేరేడ్ మెట్ లోని (విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్, న్యూ విద్యా నగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు నందు యాదవ్ ఆధ్వర్యంలో పండ్లు, పాలు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మల్కాజి గిరి కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ..తన పుట్టిన రోజును వృద్ధాశ్రమంలో వృద్ధులు, స్నేహితులు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చింద న్నారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపా రు. జీవితంలో అధ్యాత్మికత చాలా అవశ్య మని, ఎంత ఎదిగినా వొదిగి ఉండటమే చాలా ముఖ్యమని అన్నారు. అందుకే తాను ఎల్లప్పుడూ సింపుల్ గా ఉండటం, క్షమా గుణంతో ఉండటమే తనకు ఇష్టమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందు యాదవ్, మురళీగౌడ్, మాధవ్, సతీష్, వెంక ట్ యాదవ్, ప్రభాకర్, జహంగీర్, ఏ.కె సింగ్, అనిల్, సంతోష్, శ్రీకాంత్,పవన్, శ్రీనాథ్, వెంకట్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి పెద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భీమయ్య, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, ఖజానాదారు సైపుల్లా షరీఫ్, క్రీడా కార్యదర్శి సురేష్, లైబ్రరీ కార్యదర్శి లావణ్య, లేడీ రిప్రజెంటేటివ్ బీవీఎన్ఎల్ లత, కార్యవర్గ సభ్యులు అఖిల, కల్యాణి, భాను , అర్చన , రామకృష్ణ , సీనియర్ , లేడీ, జూనియర్ అడ్వకేట్లు పెద్ద ఎత్తున పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు.

## బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గౌతమ్ రావు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ నుండి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైన గౌతమ్ రావు కేంద్ర మంత్రి బండి సంజయ్ ను బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ గెలవడం ఖాయమని పేర్కొన్నారు. నేతలందరూ ఐక్యంగా పనిచేసే అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, సంగప్ప తదితరులు ఉన్నారు.

## యువత స్వయం ఉపాధిలో రాణించాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువత స్వయం ఉపాధిలో రాణించాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం బండారు లేఔట్ లోని కె భరత్ కుమార్ న్యూ జ్యోతి హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, షావును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారి తండ్రి కైలాష్, కొలన్ లక్ష్మారెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, మహిపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయ్ నగర్‌లో ఆర్ యుబీ పనులకు మోక్షం

▸▸ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ▸▸ చిత్ర పటానికి క్షీరాభిషేకం

▸▸ స్వీట్స్ పంచిన బీఆర్ఎస్ నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ వాజ్ పేయ్ నగర్ లో ఆర్ యు బీ నిర్మాణానికి నిధులుశాంక్షన్ కావడంతో శుక్రవారం బీఆర్ ఎస్ నాయకులు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్, సీనియర్ నేత బద్ధం పరుశురాంరెడ్డి మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అంకితభావం ఫలితంగా వాజ్ పేయ్ నగర్ లో ఆర్ యుబీ (రోడ్డు అండర్ బ్రిడ్జ) పనులు ప్రారంభానికి సిద్ధమైనాయని తెలిపారు. ఎన్నికలలో మల్కాజిగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సమస్యను ఆయనకు వివరించారని తెలిపారు. సంబంధిత మంత్రులు, అధికారులతో సమావేశాలు, వినతిపత్రాల సమర్పణ, రైల్వే జీఎం, డీఆర్ఎం, ఇంజినీరింగ్ విభాగం, జీహెచ్ఎంసీ , జలమండలి, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ కృాఎషి చేశారని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిగా పనిచేసి అనేక అడ్డంకులను దాటి చివరికి రైల్వే బోర్డు నుండి శాంక్షన్ సాధించారని తెలిపారు. ఎట్టకేలకు వాజపేయ్ నగర్ ఆర్ యుబీ పనులకు అధికారికంగా ఆమోదం లభించడంతో, మల్కాజిగిరి అభివృాఎద్ధి ప్రయాణంలో మరో అడుగు పడిందని 3 డివిజన్ ల ప్రధాన సమస్య పరిష్కారం అవుతుందన్నారు.ఈ సందర్భంగా మల్కాజిరి ప్రజల తరవున ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మణికంఠ సేవసమితి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీ మణికంఠ సేవసమితి ఆధ్వర్యంలో పంచమి కాలనీ శ్రీ మరెమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన ఉత్తరణక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన సందర్బంగా మహపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు , జిల్లా గణేష్, నర్సింగ్ యాదవ్, సతీష్ రావు , హరికృష్ణ, రమేష్ రావు, తదితరులు అయ్యప్పస్వామిని దర్శించుకొని తదనంతరం పల్లకి ఊరేగింపు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మణికంఠ సేవసమితి కమిటీ సభ్యులు, శ్రీ మరెమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు, మహిళలు,భక్తులు, అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పూలే మార్గం ఆదర్శనీయం ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :అంటరానితనం, కులనిర్మూలన కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. శుక్రవారం బీజేపీ నగర కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వినోద్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, నేతలు వనం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం : కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్మమని, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలువునిచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలువుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా బాచుపల్లి 1వ డివిజన్ లో పాదయాత్ర కార్యక్రమం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగిందని, రాజ్యాంగం గొప్పతనం తెలువుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను మీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నాము అని తెలపడం జరిగింది. అనంతరం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొలన్ వీరేందర్ రెడ్డి, చెట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, ఆవుల జగదీష్, రఫియా బేగం, కడియాల ఇందిరా, సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, వీరబాబు, వరగాని వాసు, మురలీక్రూ ఎష్ణ, మేడ శ్రీనివాస్, బిక్కన్ షా, రఫత్, పంగా శ్రీనివాసరావు, మల్లికార్జున్, నారాయణరెడ్డి, మహేష్,రాములు నాయక్, చిరంజీవి, ఏనుగుల మధు సూదన్ రెడ్డి, లింగాల గంగాధర్, ఏలూరి సత్య (నాని), శ్రీశైలం యాదవ్, ప్రభాకర్, నవీన్, రాజసూర, కృాఎష్ణ, నరసింహులు, వెంకటేశ్వరరావు, రాజు, శ్రీనివాస రాజు, ఎ రవీంద్ర, రమేష్, మద్ది నారాయణరెడ్డి, గోలి శ్రీను, రఫత్, అరవింద్ నాయుడు, సురేంద్ర కుమార్, శివకుమార్, పవన్, మహమూద్, నవీన్, శ్రీనివాసరాజు(మీసాల రాజు), మహిపాల్, రాము యాదవ్, ప్రవీణ్, రఘు, మొరంపూడి శ్రీనివాస్, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి, ఆలేటి శ్రీను, హరిబాబు, ప్రభాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, బలవంత్ రెడ్డి, సురేష్,జీవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయిరాజ్, మహమ్మద్, విష్ణు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, వర్మ రాజు, సుబ్బిరామిరెడ్డి, శ్రీనివాస్, ఫిలిప్స్, విజయ్ కుమార్, చంద్రశేఖర్, రవికుమార్, లక్ష్మణ్, పితాని శ్రీనివాస్, గౌస్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, ఆంజనేయులు, ఆంజనేయ వర్మ, సాగర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్, తులసీదాస్, క్రాంతి, నాగరాజు, రామానాయుడు, గిరీష్, స్వరూప, రాజేందర్, జిత్తు, శ్రీదేవి, యశోద, గిరిజ కుమారి, కరుణ, సునీత, లక్ష్మి, ధనలక్ష్మి,న వ్య, సత్యవతి, విజయలక్ష్మి, సరితా రెడ్డి, రమ,వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు మహత్మా జ్యోతిరావు పూలే–డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈ దేశంలో సామాజీక న్యాయంకోసం పెద్ద ఏత్తున పోరాటం చేసి,ఆ వర్గాలకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలేఅని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు కొనియాడారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని సి.డి.ఎస్. కేంద్రంలో మహత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానిఇకి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశంలోని ఆనేకమంది వెనుకబడినవర్గాలు ప్రధానంగా మహిళలకు సామాజీక న్యాయం జరగాలని జ్యోతిరావు పూలే నాడు పెద్ద ఏత్తున పోరాటం చేసి,ఆ దేశంలో ఆ వర్గాలకు దిశా,నిర్దేశం చేశారని ఆయన గుర్తు చేశారు. పూలే జయంతి సందర్భంగా అందరం స్మరించుకుంటూ,వారు చూపిన మార్గంలో ప్రయాణిస్తూ వారి ఆశయాలను నేరవెర్చుడంకోసం కాంగ్రెస్ పార్టీ ,ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన చెప్పారు. డా. బి.ఆర్. అంబేద్కర్‌ను పూలే గురువుగా భావించి,వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరి శ్రీధర్, సి.డి.ఎస్. చైర్మన్ మల్లేపల్లి లక్ష్యయ్య,సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేకంగా సి.డి.ఎస్.కేంద్రంను పరిశీలించి,అక్కడివారితో పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు.

## ఏప్రేల్ 13న జరిగే మైనార్టీ వక్ఫ్ బచావో మార్చ్‌కు మద్దతు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ విద్యార్థి మరియు ఎస్సీ ,ఎస్టీ, బీసీ సంఘాలు ఏప్రిల్ 13న చేపట్టే మైనార్టీ వక్ఫ్ బచావో మార్చ్ కు మద్దతు తెలిపాయి. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ , ప్రెస్ క్లబ్ లో తెలంగాణ విద్యార్థి జేఏసీ నాయకులు ,ఎస్సీ ,ఎస్టీ, బిసి సంఘాల ముఖ్య నాయకులు మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 13న ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వక్ఫ్ బచావో మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలు పేద ముస్లింల భూములు ,ఆస్తుల దోపిడీకి పాల్పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని, అంబానీలకు దేశ సంపదను కట్టబెడుతూ దేశాన్ని అమ్మేస్తున్నట్లు చెప్పారు.ముస్లింలకు భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ బిజెపి పాలనలో కనుమరుమగు అవుతున్నదని ఆవేదన చెందారు. ఆ బిల్లుకు మద్దతు ఇచ్చిన మోడీ, అమిత్ షా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తామంతా రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. వక్ఫ్ భూములు అంటే పేద వర్గాలకు ఇచ్చేటువంటి భూములనీ తెలిపారు.ఈ భూములపై కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం వేసిన కమిటీలో ముస్లిమేతరులను నియమించడం దుర్మార్గమని వక్తలు ముక్త కంఠంతో వ్యతిరేకించారు . ఇలాంటి సమయంలో పేద వర్గాలందరూ ఐక్యంగా ముస్లిం, మైనార్టీల పక్షాన నిలబడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు రమేష్, దక్కన్ వర్ఫ్ ప్రొడక్షన్ సొసైటీ నజీర్ సలీం మక్బూల్, తెలంగాణ ఎరుకుల సంఘం నాయకులు రాజేష్, మాదిగ విద్యార్థి సంఘాల ఓయూ జేఏసీ అధ్యక్షులు జోగు గణేష్, శ్రీమాన్, వడ్డెర సంఘం నాయకులు మహేష్, విద్యార్థి జేఏసీ నాయకులు . ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హస్తినాపురం జడ్పీ రోడ్‌లో మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే 198 వ జయంతి నీ పురస్కరించుకొని శుక్రవారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని జెడ్.పీ.రోడ్డు వై జంక్షన్ వద్ద భారస పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడనీ కొనియాడారు. దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం,పేద,అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారు అని తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యంచారి, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, శ్రీనివాస్ యాదవ్,బాలం ఈశ్వర్,అనిత, శ్రీనివాస్ నాయక్,సల్వాచారి,ఇబ్రహీం,కృష్ణ,వేణు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సైనిక్పురి చౌరస్తాలోని పూలే విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్ తదితరులు

## మహత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన దేవర వంశీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః మహత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుడిమల్కాపూర్ శారదానగర్ కాలనీ చౌరస్తాలోగల మహత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఓబిసి మాజీ కమీషన్ చైర్మన్ ఆచారితోకల్సి బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ జ్యోతిరావు పూలే విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త,కుల వివక్షపై పోరాడిన యోధుడు,వెనుకబడిన వర్గాల సంక్షేమంకోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు మహత్మా జ్యోతిరావు పూలేఅని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంజయ్,శరద్,అశ్విన్ మోదీ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీర్ హనుమాన్ విజయ్‌యాత్రను ప్రశాంతంగా ముగిసేందుకు పాటుపడాలి–సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం నిర్వహించే శ్రీవీర్ హనుమాన్ విజయ్ యాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు పీస్ కమిటీ సభ్యులు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని కాషీష్ ఫంక్షన్‌హాల్‌లో పీస్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ పీస్ కమిటీ సభ్యులు,చిక్కడపల్లి డివిజన్ ఏ.సి.పి.,ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్,తదితరులు పాల్గొన్నారు.